సంపుటి 6, సంచిక 19

ఏప్రిల్ 01 - 15, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



జాతీయ సాగర దినోత్సవం - ఏప్రిల్ 5

## సాగరాలు అవకాశాల వారధులు

'సుసంపన్నతకు ఓడరేవులు', 'ప్రగతికి ఓడరేవులు', 'ఉత్పాదకతకు ఓడరేవులు' అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ భారతదేశ సాగర రంగాన్ని పరివర్తన శకంలోకి నడిపిస్తోంది.



ఇ-కాపీ కోసం

**ఉత్కళ్ దివస్ : ఏప్రిల్ 1**

# ఒడిశా చరిత్ర, సాహిత్యం, సంగీతం భారతదేశానికి గర్వకారణం

ఉత్కళ్ దివస్ పేరుతో 90వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఒడిశా ఏప్రిల్ 1న జరుపుకుంటోంది. 1936 సంవత్సరంలో ఇదే రోజున అప్పటి బిహార్, మద్రాస్ ప్రెసిడెన్సీ, ఐక్య బెంగాల్ నుంచి కొన్ని ప్రాంతాలను భాష ప్రాతిపదికన వేరు చేసి "ఒరిస్సా" పేరిట ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ రోజును "ఉత్కళ్ దివస్"గా పాటిస్తూ వస్తున్నారు. 2011 సంవత్సరంలో రాష్ట్రం పేరును "ఒడిశా"గా మార్చారు. అశోక చక్రవర్తి ఈ భూమి నుంచే అహింసా సందేశాన్ని ప్రవచించాడు. స్వాతంత్ర్య పోరాటంలో సైతం ఒడిశా విశిష్ట పాత్ర పోషించింది. భగవాన్ జగన్నాథుని పవిత్ర ప్రదేశం అయిన ఒడిశా చరిత్ర, సాహిత్యం, సంగీతాలను భారతదేశం గర్వకారణంగా భావిస్తోంది.




"ఉత్కళ్ దివస్ సందర్భంగా శుభాభినందనలు. మన దేశ పురోగతిలో ఒడిశా పోషించిన సమున్నతమైన పాత్ర, ఒడిశా ప్రజలు, సంస్కృతి అన్నింటినీ గుర్తు చేసుకునే రోజు ఇది. రాబోయే సంవత్సరాల్లో ఒడిశా ప్రజలు చక్కని ఆరోగ్యం, సుసంపన్నత కలిగి ఉండాలని ఆకాంక్షిస్తున్నాను."

– *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 19 | ఏప్రిల్ 01-15, 2026

సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్


సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ


డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్

13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx
'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




**ముఖపత్ర కథనం**

జాతీయ సాగర దినోత్సవం (ఏప్రిల్ 5) సందర్భంగా గత 11 సంవత్సరాల కాలంలో భారతదేశం ప్రపంచంలోని ప్రధాన సాగర శక్తుల పక్కన స్థానం సాధించేందుకు ఎలాంటి భారీ అడుగులు వేసింది పరిశీలిద్దాం. ఈ చర్యలతో 2047 నాటికి మన సాగర రంగం సుమారు 8 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు 1.5 కోట్ల ఉద్యోగాలు కల్పించగలుగుతుందని అంచనా. |12-27

**అభివృద్ధిలో కొత్త శకం**

తదుపరి స్థాయికి భారత్ అడుగు

ఐటివి నెట్‌వర్క్ నిర్వహణలోని "ఎన్ఎక్స్‌టి సదస్సు"లో పిఎం మోదీ ప్రసంగం |8-11




**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం : బాబూ జగ్జీవన్ రామ్**
పాకిస్తాన్‌ను కోలుకోలేని దెబ్బ తీసిన యోధుడు |7

**కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**
జెజెఎం 2.0; 3 మేజర్ పోర్టులకు ఆమోదముద్ర |28-29

**ఢిల్లీలో నూతన శక ప్రవేశం**
రూ.33,500 విలువ గల ప్రాజెక్టులను ఆవిష్కరించిన పిఎం మోదీ |30-31

**హదోతి ఆకాంక్షలకు ఉత్తేజం**
కోట విమానాశ్రయానికి శంకుస్థాపన చేసిన పిఎం మోదీ |32-33

**కేరళం, తమిళనాడుల్లో మౌలిక వసతులకు ఉత్తేజం**
రూ.16,450 కోట్ల విలువ గల ప్రాజెక్టులను ప్రారంభించిన పిఎం మోదీ |34-35

**'బడ్జెట్' : ప్రజల ఆకాంక్షలకు వాస్తవ రూపం**
మూడు, నాల్గవ బడ్జెట్ వెబినార్లలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ |36-37


**పిఎం ముద్ర, ఇ-నామ్, యుపిఐ**

బలమైన ఆర్థిక భద్రత చక్రం



పిఎం ముద్ర, ఇ-నామ్, యుపిఐ వార్షికోత్సవాలు |38-40




బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆదర్శాలు స్వయం-సమృద్ధ, అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణాన్ని వేగవంతం చేస్తాయి". ఏప్రిల్ 14వ తేదీన బాబాసాహెబ్ 136వ జయంతిని పురస్కరించుకుని నివాళి అర్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | Pg: 6


**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

## సాగరాల నుంచి సుసంపన్నత

### సాగర రంగంలో ప్రపంచ నాయకత్వ పాత్రకు చేరువవుతున్న భారత్

**నమస్కారం,**

మహోజ్వలమైన భారత సాగర వారసత్వానికి విస్తృత, సుసంపన్న చరిత్ర ఉంది. చోళ, మరాఠా చక్రవర్తుల కాలంలో సాగర వాణిజ్యం, నౌకాదళ శక్తి భారతదేశ సుసంపన్నతకు దోహదపడ్డాయి. ఈ చారిత్రక వారసత్వం అందించిన స్ఫూర్తితో నేడు భారతదేశం తన సాగర రంగాన్ని ఆధునిక అభివృద్ధిలో కొత్త దశలోకి నడిపిస్తోంది. సుమారు 11,000 కిలోమీటర్ల నిడివి గల కోస్తా తీరంతో, ప్రపంచ నౌకా మార్గాల వెంబడి వ్యూహాత్మక ప్రాంతంలో గల భారతదేశానికి సాగర రంగంలో అపారమైన సామర్థ్యం ఉంది. 12 మేజర్ పోర్టులు, 217 ఇతర పోర్టులు గల భారత ఆర్థిక వ్యవస్థకు సముద్ర రవాణా జీవం పోస్తోంది.

దశాబ్ది క్రితం వరకు ఈ రంగం అరాచక చట్టాలు, పరిమిత సామర్థ్యం, అరకొర మౌలిక వసతులతో కునారిల్లింది. పోర్టు సామర్థ్యం, నౌకా నిర్మాణంపై అవసరమైనంతగా దృష్టి పెట్టకపోవడం; జలమార్గాలు తగినంతగా అభివృద్ధి చేయకపోవడంతో విస్తృతమైన సాగర రంగ సామర్థ్యం పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదు. గత 11 సంవత్సరాలుగా ఈ రంగంలో విశేషమైన పరివర్తన చోటు చేసుకుంది. దేశీయంగా నౌకల నిర్మాణం వేగం పుంజుకుంది. పోర్టుల సామర్థ్యం రెట్టింపయింది. నౌకల టర్న్ అరౌండ్ కాలం గణనీయంగా తగ్గింది. సాగర్‌మాల కార్యక్రమం దేశంలో పోర్టుల ఆధునీకరణకు, కనెక్టివిటీ పెంపునకు, కోస్తా ప్రాంత ప్రజల అభివృద్ధిని ఉత్తేజితం చేయడానికి దోహదపడింది. "మారిటైమ్ ఇండియా విజన్ 2030" కింద కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ప్రపంచంలోని ప్రఖ్యాత సాగర శక్తుల, నౌకా నిర్మాణ దేశాల సరసన నిలిపేందుకు అవిరామంగా కృషి చేస్తోంది.

భారతదేశం సాగరాల నుంచి సుసంపన్నత సాధన దిశగా నిలకడగా అడుగులేస్తోందని ఈ చర్యలు సూచిస్తున్నాయి. ఏప్రిల్ 5వ తేదీ జాతీయ సాగర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత సాగర శక్తి పునరుజ్జీవాన్ని ఈ సంచికలో ముఖపత్ర కథనంగా ప్రచురిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో బాబూ జగ్జీవన్ రామ్ గురించి చదవండి. ఏప్రిల్ 14వ తేదీ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహోజ్వల జాతి నివాళి, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు; ఆర్థిక భద్రతా చర్యలుగా ముద్ర, ఇ-నామ్, యుపిఐ కథనాలతో పాటు గత 15 రోజుల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

ఏప్రిల్ 1 ఉత్కళ్ దివస్‌ను పురస్కరించుకుని కథనం కవర్ పేజీ లోపలి భాగంలోను, దేశంలో పెరుగుతున్న చిరుత పులుల సంఖ్యపై కథనం వెనుక పేజీ పైన ఈ సంచికలో ప్రచురించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### విద్యార్థులు, ఉపాధ్యాయులకు చక్కని సమాచార వాహిక

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదవడం ద్వారా ఎవరైనా విభిన్న జాతీయ, అంతర్జాతీయ అంశాలపై విలువైన సమాచారం పొందగలుగుతారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి విలువైన వనరుగా ఈ పత్రిక నిలుస్తుంది. వివిధ అంశాలపై తాజా సమాచారం అందుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఒక ఉపాధ్యాయునిగా నేను గుర్తించాను. ఈ పత్రిక చదవాలని మా విద్యార్థులను కూడా మేం ప్రోత్సహిస్తూ ఉంటాం. వారు కూడా ప్రతీ కొత్త సంచిక కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. న్యూ ఇండియా సమాచార్ టీమ్ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**ధనంజయ్ కుమార్ యాదవ్**
dhananjaybhu07@gmail.com

### అన్ని రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిపై కచ్చితమైన సమాచారం

నేను న్యూ ఇండియా సమాచార్ డిజిటల్ పత్రిక చదువుతూ ఉంటాను. పత్రికలోని ప్రతీ వ్యాసాన్ని నిశితంగా చదువుతాను. ప్రధాన పత్రికలతో పోల్చితే ఈ పత్రిక వివిధ ప్రాజెక్టులు, మౌలిక వసతులు, అవ్యవస్థీకృత రంగానికి సామాజిక భద్రత వంటి విభిన్న అంశాలపై పాఠకులకు సవివరమైన సమాచారం అందిస్తుంది. ఇది అద్భుతమైన పత్రిక, తాజా సమాచారం తెలుసుకునేందుకు నాకు ఎంతో ఉపయోగకారిగా ఉంది.

sourabh.iimc@gmail.com

### యుపిఎస్సికి ఉపయోగకరం; ఇది పుస్తకంగా రావాలి

గత ఏడాది కాలంగా న్యూ ఇండియా సమాచార్ క్రమం తప్పకుండా చదువుతున్నాను. యుపిఎస్సి పరీక్షలకు తయారుకావడానికి ఇది ఎంతో ఉపయోగకరం. వర్తమాన కథాంశాలు, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై సమాచార సేకరణకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఈ పత్రికను ఒక పుస్తక రూపంలో ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంచితే అద్భుతంగా ఉంటుందన్నది నా అభిప్రాయం.

kaluvakavyalu@gmail.com

### పోటీ పరీక్షలకు ప్రధాన వనరు

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ఉపయోగకరమైన, విలువైన సమాచారం అందిస్తుంది. పైగా ఇందులోని వ్యాసాలు పోటీ పరీక్షలకు తయారవుతున్న వారికి ఎంతో ఉపయోగకరం.ఇందులో ప్రచురిస్తున్న ప్రతీ వార్తాంశం సంపూర్ణ సమాచారంతో నిండి ఉంటాయి. "వ్యక్తిత్వ" విభాగంలో ప్రచురించే జాతీయ యోధుల కథనాలు, వారందించిన సేవలకు సంబంధించిన కథనాలు చాలా బాగుంటాయి.

prof.prema@gmail.com

### ప్రతీ సంచికలోను కొత్తగా నేర్చుకోదగింది ఎంతో కొంత ఉంటుంది

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ప్రతీ సంచికలోనూ కొత్తగా నేర్చుకునేందుకు ఏదో ఒకటి ఉంటుంది. ప్రతీ సంచికలోనూ కేంద్రప్రభుత్వ నిర్వహణలోని వివిధ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందిస్తున్నారు. ప్రతీ సంచిక నుంచి దేశంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమాచారం నేను అందుకోగలుగుతున్నాను. దేశ భక్తి కావచ్చు లేదా పర్యావరణం కావచ్చు విభిన్న విభాగాలపై ప్రతీ సంచికలోనూ సరికొత్త, తాజా సమాచారం ఉంటుంది.

sjknews11@gmail.com

చిరునామా : రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సిజిఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ 110003

**E-Mail: response-nis@pib.gov.in**

# సంక్షిప్త సమాచారం




## పిఎం కిసాన్ సమ్మాన్ నిధి

### 22వ వాయిదా విడుదల : 7 సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాలకు రూ.4.27 లక్షల కోట్లు బదిలీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా దేశంలోని రైతులకు శక్తిమంతమైన భద్రతా వలయం కల్పించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తోంది. అంతర్జాతీయ సంక్షోభ సమయాల్లో సైతం ఎంఎస్‌పి, సరసమైన రుణాలు, పంటల బీమా వంటి చర్యల ద్వారా వ్యవసాయం, వ్యవసాయ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా కృషి చేస్తోంది. గత 10 సంవత్సరాలుగా కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి) రూపంలో రూ.20 లక్షల కోట్లకు పైగా సొమ్ము రైతులు అందుకున్నారు. రైతన్నలను సాధికారం చేసేందుకు చేపడుతున్న పలు చర్యలను కొనసాగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చి 13వ తేదీన 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో పిఎం-కిసాన్ సమ్మాన్ నిధి 22వ వాయిదాగా రూ.18,640 కోట్లు జమ చేశారు. ఈ 22వ వాయిదా అందుకున్న వారిలో 2.15 కోట్ల మంది మహిళా రైతులు కూడా ఉన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) పథకంగా ప్రాచుర్యం పొందిన పిఎం-కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటికే రూ.4.27 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ పథకం కింద అర్హత గల ప్రతీ రైతు కుటుంబం ఏడాదికి రూ.6,000 ఆర్థిక సహాయం మూడు సమాన వాయిదాల్లో అందుకుంటుంది. "నేడు ఈ సమ్మాన్ నిధి పథకం దేశంలోని చిన్న రైతులకు సామాజిక భద్రత కల్పించడంలో ఒక కీలక వాహికగా మారింది" అని పిఎం మోదీ అన్నారు.

## సెన్సస్-2027 మస్కట్‌లు విడుదల : 'ప్రగతి' (మహిళలు); 'వికాస్' (పురుషులు)

దేశంలో రెండు విడతల్లో నిర్వహించనున్న ప్రపంచంలోనే అతి పెద్దదైన సెన్సస్-2027 మస్కట్లను, నాలుగు డిజిటల్ సాధనాలను కేంద్ర హోమ్, సహకార శాఖల మంత్రి అమిత్ షా విడుదల చేశారు. మస్కట్లు "ప్రగతి", "వికాస్"లను స్నేహపూర్వకత, అందుబాటు చిహ్నాలుగా నిలుస్తాయి. భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న జాతీయ సంకల్పాన్ని నెరవేర్చడంలో పురుషులు, మహిళలు సమాన భాగస్వాములు అనేందుకు ఈ మస్కట్లు చిహ్నంగా నిలుస్తాయి. దేశ చరిత్రలో తొలిసారిగా సెన్సస్ డిజిటల్‌గా నిర్వహిస్తున్నారు. అలాగే దేశ చరిత్రలోనే తొలిసారిగా "సెల్ఫ్-ఎన్యూమరేషన్" ఆప్షన్ కూడా అందిస్తున్నారు. 2026 ఏప్రిల్ 1 నుంచి 2026 సెప్టెంబర్ 30 మధ్య జరిగే తొలి విడతలో ఇళ్ల జాబితాల తయారీ, ఇంటి వారీ సెన్సస్ నిర్వహిస్తారు. 2027 ఫిబ్రవరిలో నిర్వహించే రెండో విడతలో దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ నిర్వహిస్తారు.



## నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయ లైసెన్స్ జారీ

ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన జెవార్‌లోని గౌతమ బుద్ధ నగర్‌లో అభివృద్ధి చేస్తున్న నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం నిర్వహణకు యమునా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయం (డిజిసిఏ) విమానాశ్రయ లైసెన్సు జారీ చేసింది. "ప్రజా వినియోగ" వర్గీకరణ కింద అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ 24 గంటలూ కార్యకలాపాలు సాగించేందుకు విమానాశ్రయానికి అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) విధానంలో ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. ఈ నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నాలుగు దశల్లో మల్టీ మోడల్ కార్గో హబ్‌గా అభివృద్ధి చేస్తారు. తొలి దశలో ఒక రన్‌వే, ఒక టెర్మినల్ నిర్మాణం పూర్తయింది. ఈ దశలో విమానాశ్రయానికి ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు రాకపోకల వసతి కల్పించగల సామర్థ్యం ఉంటుంది. విమానాశ్రయం అన్ని దశలు పూర్తయితే ఏడాదికి సుమారు 7 కోట్ల మంది ప్రయాణికులకు రాకపోకల వసతి కల్పించగలుగుతుంది. అలాగే నేషనల్ కాపిటల్ రీజన్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ ప్రాంతాలకు ఇది ప్రధాన ఏవియేషన్ హబ్‌గా కూడా నిలుస్తుంది.





## పద్మ అవార్డులు-2027కి

### నామినేషన్లు షురూ

పద్మ అవార్డులు-2027కి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. నామినేషన్లకు తుది గడువు 2026 జూలై 31. జాతీయ అవార్డుల పోర్టల్ https://awards.gov.in ద్వారా ఈ నామినేషన్లు, సిఫారసులను ఆన్‌లైన్‌లోనే ఆమోదిస్తారు. దేశానికి చెందిన అత్యున్నత పౌర పురస్కారాలుగా గుర్తింపు పొందిన పద్మ అవార్డుల్లో పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులుంటాయి. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సమాజ సేవ, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ప్రభుత్వ వ్యవహారాలు, సివిల్ సర్వీస్, వాణిజ్యం-పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో సాధించిన విశిష్టమైన, అసాధారణ విజయాలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందచేస్తారు. వైద్యులు, శాస్త్రవేత్తలు మినహాయించి.. ప్రభుత్వ రంగ పరిశ్రమల (పిఎస్‌యు) సిబ్బంది, ప్రభుత్వోద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కారు. పద్మ అవార్డులను ప్రజా పద్మాలుగా (జనతా కీ పద్మ) మార్చడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం తమ తమ నామినేషన్లు/సిఫారసులను, స్వయం నామినేషన్లను సమర్పించాలని పౌరులకు సూచించింది. ఈ అవార్డులకు సంబంధించిన సమాచారం హోమ్ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లోను (https://mha.gov.in), పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in) కూడా అందుబాటులో ఉంటుంది.

## సల్ఫ్యూరిక్ యాసిడ్ ఉత్పత్తిలో

### స్వయం-సమృద్ధి సాధనకు చేరువలో భారత్

కేంద్ర హోమ్, సహకార శాఖల మంత్రి అమిత్ షా మార్చి 6వ తేదీన ఒడిశాలోని పరదీప్‌లో ఇఫ్కోకు చెందిన సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్ IIIని ప్రారంభించారు. ఈ ఫ్యాక్టరీని ప్రారంభించడంతో ఇఫ్కో, క్రిభ్‌కో రెండూ కలిసికట్టుగా సల్ఫ్యూరిక్ యాసిడ్ ఉత్పత్తిలో దేశం స్వయం-సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తాయి. హోమ్ మంత్రిత్వ శాఖ తరఫున నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి భూమి పూజ, ఆ సంస్థ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభం రెండూ కూడా ఒడిశాలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చొరవలు ఒడిశాలో ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులకు బహుళ అవకాశాలను తెరుస్తాయి. గ్రాడ్యుయేషన్ పూర్తయిన అనంతరం తక్షణం ఉపాధి పొందేందుకు వీలుగా ఉపాధి అనుసంధానిత కోర్సులు కూడా వారికి అందుబాటులోకి వస్తాయి. హోమ్ మంత్రి ఒక్క రోజులోనే హోమ్ మంత్రిత్వ శాఖకు చెందిన 3 పథకాలు, సహకార మంత్రిత్వ శాఖకు చెందిన 4 పథకాలు, ఒడిశా ప్రభుత్వానికి చెందిన 173 పథకాల్లో కొన్నింటిని ప్రారంభించి, మరికొన్నింటికి భూమి పూజ చేశారు.



## 'సుజలం విలేజ్ ఐడి' ప్రారంభం

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ "సుజలం విలేజ్ ఐడి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన ఐడి సహాయంతో గ్రామీణ ప్రాంతాల్లో పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేసే నీటికి డిజిటల్ మ్యాపింగ్ చేస్తారు. దేశ చరిత్రలో తొలిసారిగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ నీటి సరఫరా పథకానికి డిజిటల్ గుర్తింపు ఇస్తారు. ఇప్పటి వరకు దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 1.64 లక్షల "సుజలం విలేజ్ ఐడి"లు సిద్ధం చేశారు. వీటిని దేశంలోని 67,000 "సుజలం భారత్ ఐడి"లతో అనుసంధానం చేశారు. గ్రామీణ నీటి సరఫరాను డిజిటలైజ్ చేసే సమగ్ర డిజిటల్ కార్యక్రమంలో ఇది భాగంగా ఉంటుంది. నీటి సరఫరా వ్యవస్థల పారదర్శకత, పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఇది సహాయకారిగా నిలుస్తుంది. రెండో దశ జల్ జీవన్ మిషన్‌ను 2028 డిసెంబర్ వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే ఆ కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపును రూ.8.69 లక్షల కోట్లకు పెంచారు.






**భీమ్ జన్మభూమి**
మహో, మధ్యప్రదేశ్



**శిక్షా భూమి**
అంబేద్కర్ మెమోరియల్, లండన్



**మహా పరినిర్వాణ భూమి**
అలిపూర్ రోడ్, న్యూ ఢిల్లీ



**దీక్షా భూమి**
నాగపూర్, మహారాష్ట్ర





**చైత్యభూమి**
ముంబై, మహారాష్ట్ర

# పంచతీర్థ

**మహోన్నత నేతకు మహోన్నత జాతి అభివాదం**

**బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆదర్శాలు ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ ఏర్పాటుకు అవసరమైన బలాన్ని అందిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటల్లో చెప్పాలంటే ఏప్రిల్ 14వ తేదీన బాబాసాహెబ్ 136వ జయంతిని పురస్కరించుకుని మహోన్నత నేతకు మహోన్నత జాతి అభివాదం చేస్తోంది.**

“బాబా సాహెబ్ బలమైన మానవతా వాది. అమానవీయతను ఏ రూపంలో అయినా ఆయన తిరస్కరించారు. సంస్కరించేందుకు ప్రయత్నించారు. ఎల్లప్పుడూ రాజ్యాంగ విధానాలకు లోబడే పని చేశారు. బాబా సాహెబ్ మనకి అందించిన సందేశం ఏమిటి? “సోదరులారా, విద్యావంతులవండి” అన్న ఒకే ఒక మాట ఆయన సమాజానికి చెప్పారు. ఒక్కసారి మీరు విద్యావంతులైతే మీరు ప్రపంచాన్ని భిన్న కోణంలో వీక్షించగలుగుతారు, నమ్మకంతో మాట్లాడగలుగుతారు. వ్యవస్థీకృతం అవండి అన్నది ఆయన ప్రవచించిన రెండో మంత్రం...మానవతకు మద్దతు ఇచ్చేందుకు పోరాడండి, అమానవీయతకు వ్యతిరేకంగా గళం విప్పండి అన్నది మూడో మంత్రం. నేటికీ ఈ మంత్రాలు మనలో స్ఫూర్తిని రేకెత్తిస్తూనే ఉంటాయి. మనకి శక్తిని అందిస్తూనే ఉంటాయి. బాబా సాహెబ్ అంబేద్కర్ పని చేసిన తీరు అత్యంత స్వచ్ఛంగా ఉంటుంది. జాతి పట్ల అంకిత భావం, సమాజం పట్ల కట్టుబాటు పరిపూర్ణంగా కనిపిస్తాయి. అందుకే మనం సమాజంలోని దళితులు; అణచివేతకు, దోపిడీకి, నిరాకరణకు గురవుతున్న వారు; పేదలు, గిరిజనులు; గ్రామాల్లో, పట్టణాల్లోని మురికి వాడల్లో నివశిస్తున్న వారు; విద్యా సదుపాయాల లోటుతో బాధ పడుతున్న వారు...ఇలాంటి వారందరి కోసం మనం పని చేయాలని సంకల్పించుకున్నట్టయితే మనకి ఎల్లప్పుడూ బాబా సాహెబ్ స్ఫూర్తిగా నిలుస్తారు.

బాబా సాహెబ్ సేవలను ప్రభుత్వం ప్రముఖంగా అటు ప్రపంచం, ఇటు దేశం ముందుంచింది. బాబా సాహెబ్ భారత్‌లోను, విదేశాల్లోను నివశించిన ప్రదేశాలన్నింటినీ “పంచతీర్థ్” పేరిట అభివృద్ధి చేసింది. మహోలో ఆయన జన్మించిన భూమి, నాగపూర్‌లోని దీక్షా భూమి, ముంబైలోని చైత్యభూమి, ఢిల్లీలో ఆయన చివరి రోజులు గడిపిన ప్రదేశం, లండన్‌లో అంబేద్కర్ మెమోరియల్ హోమ్–ఈ పంచతీర్థాలు భవిష్యత్ తరాల్లో కూడా స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి. భారత రత్న బాబా సాహెబ్ జయంతి సందర్భంగా దేశ ప్రజలందరి తరపున ఆయనకు హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. సామాజిక న్యాయ సాధన కల సాకారానికి జాతి అంకితం కావడానికి ఆయన అందించిన స్ఫూర్తే కారణం. ఆయన ఆదర్శాలు, సిద్ధాంతాలే ఆత్మనిర్భరత, వికసిత్ భారత్‌లకు శక్తిమంతం చేస్తాయి. ఆ దిశగా జరిగే కృషిని వేగవంతం చేస్తాయి.”



# 1971 యుద్ధంలో పాకిస్తాన్‌కు దీటైన జవాబు ఇచ్చిన యోధుడు

**జననం : ఏప్రిల్ 5, 1908**
**మరణం : జూలై 6, 1986**

***భారత రాజకీయాల్లో ప్రముఖుడైన బాబూ జగ్జీవన్ రామ్ జీవితం అంతా సమ్మిళిత, సమ సమాజ స్థాపన కోసం పోరాడారు. ఆహార, వ్యవసాయ మంత్రిగా భారతదేశంలో హరిత విప్లవాన్ని విజయవంతం చేసిన ఘనుడు ఆయన. రక్షణ మంత్రి హోదాలో బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారి తీసిన 1971 భారత, పాకిస్తాన్ యుద్ధంలో చారిత్రక విజయానికి కారకులయ్యారు. సామాజిక న్యాయానికి ఆయన కట్టుబాటు ఎల్లప్పుడూ స్ఫూర్తిని అందిస్తూనే ఉంటుంది.***

బాబూ జగ్జీవన్ రామ్ మహోన్నత స్వాతంత్ర్య యోధుడు. సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన యోధుడు. 1908 ఏప్రిల్ 5వ తేదీన ఆయన బిహార్‌లోని భోజ్‌పూర్‌లో జన్మించారు. మత ప్రచారకుడైన తన తండ్రి నుంచి మానవతా విలువలు, జ్ఞానం ఆయనకు వారసత్వంగా సంక్రమించాయి. బాబూజీగా అభిమానపాత్రంగా పిలుచుకునే జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కృషి చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నందుకు మహాత్మా గాంధీ ఆరాధకుడైన బాబూ జగ్జీవన్ రామ్‌ను 1940 డిసెంబర్ 10 వ తేదీన ఒక సారి, 1942 ఆగస్టు 19వ తేదీన మరోసారి అరెస్టు చేశారు. జైలు నుంచి విడుదల అనంతరం 1946లో కేంద్రంలో ఏర్పాటైన మధ్యంతర ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా ఆయన పని చేశారు. ఆయన భారత రాజ్యాంగ సభ సభ్యుడుగా కూడా ఉన్నారు.

1936లో బిహార్ శాసన మండలి సభ్యుడుగా నామినేట్ అయిన జగ్జీవన్ రామ్ 28 సంవత్సరాల వయసులోనే శాసన సభ్యుడయ్యారు. 35 సంవత్సరాల పాటు కేబినెట్ మంత్రిగా పని చేశారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పని చేసిన మంత్రిగా ఆయన పలు కీలక శాఖలు నిర్వహించారు. ఆయన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన కాలంలో "హరిత విప్లవం" విజయవంతం చేసిన వ్యక్తిగా ఘనత సాధించారు. రక్షణ మంత్రిగా 1971 సంవత్సరంలో బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారి తీసిన యుద్ధంలో దేశాన్ని చారిత్రక విజయం బాటలో నడిపారు. ఒక పాలకుడుగా దేశానికి ఆయన సేవలు నిరుపమానం. ఆ మహోన్నత నాయకుడు 1986 జూలై 6వ తేదీన మరణించారు.

"నిరాకరణకు, అణచివేతకు గురవుతున్న వర్గాల హక్కుల కోసం ఆయన జీవితకాలం పాటు చేసిన పోరాటం ఎల్లప్పుడూ దేశానికి ఒక స్ఫూర్తిగా ఉంటుంది. బాబూ జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని పేదల సంక్షేమానికే అంకితం చేశారు. ఆయన పలు సంవత్సరాలు జాతి సేవలోనే గడిపారు. బాబూ జగ్జీవన్ రామ్ రెండే అంశాలు ప్రగాఢంగా కోరే వారు. అవి శక్తిమంతమైన భారత్, ప్రజాస్వామ్య భారత్. పాకిస్తాన్‌కు మనం గట్టి సమాధానం ఇచ్చిన సమయంలో ఆయన దేశానికి రక్షణ మంత్రిగా ఉన్నారు.

దేశంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా గళం విప్పిన తొలి కాంగ్రెస్ నాయకుడు ఆయన. ప్రజలను ఇష్టానుసారంగా అరెస్టులు చేస్తున్న ఆ కష్టకాలంలో దేనికీ భయపడవద్దని ప్రజలను ప్రోత్సహించిన, బలమైన గళంగా అవతరించిన నాయకుడు ఆయన" అని 2026 ఏప్రిల్ 6వ తేదీన మాజీ డిప్యూటీ ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ●

**తదుపరి దశ అభివృద్ధిలో....**

# మరో సోపానానికి భారత్ అడుగు

***దేశానికి స్వాతంత్ర్య సాధన లక్ష్యంగా సాగిన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని దండి యాత్ర కీలక మలుపు తిప్పింది. ఈ మహోజ్వల చరిత్ర నుంచి పొందిన స్ఫూర్తితో గత 11 సంవత్సరాల కాలంలో జాతి పురోగతిలో భారత్ కీలక అధ్యాయాన్ని రచించింది. ఇప్పుడు ఈ అభివృద్ధి యానాన్ని భారత్ తదుపరి స్థాయికి నడిపిస్తోంది. దాని అంతిమ లక్ష్యం, గమ్యం "వికసిత్ భారత్". ఐటివి నెట్‌వర్క్ నిర్వహించిన ఎన్ఎక్స్‌టి సదస్సులో పాల్గొన్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ సంకల్పాన్ని సాధించేందుకు ప్రణాళికను ఆవిష్కరించారు.***

### ఒకటే గమ్యం... వికసిత్ భారత్

1930 మార్చి 12వ తేదీన మహాత్మా గాంధీ సబర్మతి ఆశ్రమం నుంచి దండి యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపు అయింది. భారత స్వాతంత్ర్య సాధన అనే ఏకైక లక్ష్యంతో దేశంలోని అన్ని ప్రాంతాలు ఏకం కావడానికి దోహదపడింది. ఆ చారిత్రక యాత్ర జరిగిన 100 సంవత్సరాల అనంతరం నేడు భారత ప్రజలు మరోసారి సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. అదే "వికసిత్ భారత్" యానం. ఇందులో అందరి లక్ష్యం ఒక్కటే "వికసిత్ భారత్".

### సవాళ్ల నడుమ సైతం జాతి ముందడుగు

ఈ 21వ శతాబ్ది అసాధారణమైనది. గతంలో ఏ శతాబ్దితోనూ సరిపోల్చలేనిది. ఒకపక్క ప్రపంచంలో యుద్ధం విధ్వంసం సృష్టిస్తోంది. మరోసారి సరఫరా వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం అయిపోయాయి. ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థల ఆవశ్యకతే ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి ప్రతికూలతల సమయంలో సైతం భారతదేశం తన పురోగతిని కొనసాగిస్తోంది. సవాళ్లను జాతి ఏ విధంగా ఎదుర్కొంటోంది అన్న అంశంలోనే జాతీయాభివృద్ధి ప్రధాన మూలాలుంటాయి. ఇటీవల సంవత్సరాల్లో మనం కోవిడ్-19 వైపరీత్యాన్ని వీక్షించాం. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వచ్చింది. ప్రస్తుతం మరో పెద్ద యుద్ధం నడుస్తోంది. ఆ సంఘర్షణ




### భారత్‌తో అనుసంధానం తప్పనిసరి...

*ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ మధ్యనే మన దేశాన్ని సందర్శించారు. ఇక దక్షిణాది ప్రపంచమే ప్రపంచ గతిని నిర్దేశిస్తుందని, ఆ బాటలో ప్రపంచాన్ని నడిపించడంలో ఏకైక పెద్ద శక్తి భారత్ అని ఆయన అన్నారు.*

*ప్రపంచ ఆర్థిక సమతుల్యతకు రాబోయే మూడు దశాబ్దాల కాలంలో భారత్ కేంద్ర బిందువు కానుంది అని అంతకు ముందు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ వ్యాఖ్యానించారు.*

*ప్రపంచాన్ని కుదిపేస్తున్న సమస్యల పరిష్కారంలో విడదీయరాని భాగస్వామిగా భారత్ మారిందని ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా అంగీకరించారు. ప్రపంచ టెక్నాలజీ రంగంలో కావచ్చు లేదా ఆర్థిక రంగంలో కావచ్చు...ఆయా రంగాల్లోని ప్రపంచ అగ్రశ్రేణి నాయకులు చేస్తున్న ప్రకటనల సారాంశం ఒక్కటే. మీరు భవిష్యత్తులో భాగం కావాలనుకుంటే భారత్‌తో చేయి కలపండి; భారత్‌కు వెళ్లండి అన్నదే ఆ సారాంశం.*

*ప్రధాన మంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి*





ప్రపంచాన్ని తీవ్రమైన ఇంధన సంక్షోభంలోకి నెట్టింది. ఏ సంక్షుభిత కాలం అయినా పలు విధాలుగా జాతికి పరీక్షా సమయం వంటిది. ఈ సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు గల ఏ అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం వదలడంలేదు. భిన్న స్థాయిల్లో తాను చేయగల ప్రయత్నాలు చేస్తోంది. గత కొద్ది రోజుల్లో నేను ప్రపంచంలోని పలు దేశాల అగ్రనాయకులతో ఈ సమస్యపై చర్చించాను. సరఫరా వ్యవస్థల్లో ఏర్పడిన అంతరాయాలను అధిగమించేందుకు నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎలాంటి సమస్యనైనా శాంతి, ఓర్పుతో ఎదుర్కొనాలి. ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేసుకుంటూ పౌరుల్లో చైతన్యం పెంచాలి. మనందరం ఐక్యంగా ముందుకు సాగాలి. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి.

### తదుపరి సంస్కరణల అధ్యాయంలోకి ప్రవేశం

నేడు భారత్ "కొత్త–తరం సంస్కరణలు" చేపడుతోంది. వాస్తవానికి దేశం "సంస్కరణల ఎక్స్‌ప్రెస్" ఎక్కింది. భారతదేశం చేపట్టిన అనేక ప్రయత్నాలు, తీసుకున్న అనేక నిర్ణయాలు సాకారం కావడం "అసాధ్యం"గా పరిగణించిన రోజు ఒకటి ఉంది. నేడు అవే నిర్ణయాలు దేశం స్పష్టమైన లక్ష్యంతో తీసుకోగలుగుతోంది.

- రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దు చేయడం అసాధ్యమని ఒకప్పుడన్నారు. నేడు జమ్ము, కశ్మీర్‌లో అదే 370వ అధికరణం అనే గోడను కూల్చివేశాం.
- దేశంలోని ప్రతీ ఒక్క పౌరుని బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయడం అసాధ్యం అని భావించారు. కాని నేడు 50 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరిచారు.
- ట్రిపుల్ తలాఖ్ రద్దు అసాధ్యం అన్నారు. కాని నేడు మన ముస్లిం సోదరీమణులు ఆ అన్యాయం నుంచి విముక్తి పొందారు.

### ఇంధన రంగంలో స్వయం-సమృద్ధి




- 11 సంవత్సరాల కాలంలో బాట్లింగ్ సామర్థ్యం రెట్టింపు; పంపిణీ కేంద్రాలు 13 వేల నుంచి 25 వేలకు పెంచారు..
- 2014 సంవత్సరం నాటికి దేశంలో 4 ఎల్ఎన్‌జి టెర్మినల్స్ ఉండేవి. నాటి నుంచి ఇప్పటికి అవి రెట్టింపయ్యాయి.
- గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ సుమారు 3,500 కిలోమీటర్లు విస్తరించింది. దాన్ని 10,000 కిలోమీటర్లకు పెంచే ప్రయత్నం జరుగుతోంది.
- మనం 60% ఎల్‌పిజి దిగుమతి చేసుకుంటున్నాం. ప్రధాన ఓడరేవులన్నింటిలోనూ దిగుమతి టెర్మినల్ సామర్థ్యం విస్తరించాం.


#### పైపుల ద్వారా గ్యాస్ సరఫరా వసతి...

- 2014 నాటికి 25 నుంచి 26 లక్షల ఇళ్లకే పిఎన్‌జి అందుబాటులో ఉంది. నేడు అది 1.25 కోట్లు దాటింది.
- 2014లో దేశంలో 10 లక్షల సిఎన్‌జి వాహనాలుండేవి. నేడు వాటి సంఖ్య 70 లక్షలు దాటింది.
- గత దశాబ్ది కాలంలో దేశవ్యాప్తంగా 600 జిల్లాల్లో సిటీ గ్యాస్ పంపిణీ (సిజిడి) నెట్‌వర్క్ ఏర్పాటయింది.



## పెట్రోలియంలో ఇథనాల్ ; రిజర్వ్ సామర్థ్యం

- 2014 సంవత్సరానికి ముందు వరకు దేశంలో వ్యూహాత్మక నిల్వల సామర్థ్యం నామమాత్రంగానే ఉంది. నేడు ఆ సామర్థ్యం 50 లక్షల టన్నులు దాటింది. మరింత అధిక సామర్థ్యం సాధించేందుకు పనులు ప్రస్తుతం సాగుతున్నాయి.
- నేడు భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద రిఫైనింగ్ కేంద్రంగా ఉంది. గత దశాబ్ది కాలానికి పైగా వార్షిక రిఫైనింగ్ సామర్థ్యం 4 కోట్ల టన్నులకు పైగా పెరిగింది.
- పెట్రోలియంపై ఆధారనీయత తగ్గించుకునేందుకు ఇథనాల్, బయో ఇంధనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.





- భారత్ ఈ చర్యలు గనుక తీసుకోకపోయి ఉంటే గత 11 సంవత్సరాల కాలంలో విదేశాల నుంచి అదనంగా సుమారు 18 కోట్ల బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది.

**మన ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగినందు వల్ల నేడు వార్షిక ప్రాతిపదికన సుమారు 45 కోట్ల బ్యారెళ్ల దిగుమతి ఆధారనీయత తగ్గింది.**

**ఈ ఒక్క చర్య ద్వారానే దేశానికి సుమారు రూ. 1.5 లక్షల కోట్లు ఆదా అయింది.**



## రైల్వే లైన్ల విద్యుదీకరణ




- ఒక్క 2024-25 సంవత్సరంలోనే భారతీయ రైల్వే సుమారు 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా చేసింది.
- ఈ విద్యుదీకరణ గనుక చేసి ఉండకపోతే ఆ స్థాయిలో డీజిల్ ఉత్పత్తి చేయడానికి అదనపు క్రూడాయిల్ దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది.

- లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కూడా అసాధ్యంగానే భావించారు. కాని దాన్ని వాస్తవం చేయడానికి దోహదపడే చట్టం వాస్తవంలోకి వచ్చింది.
- చంద్రమండల యానం, సెమీ కండక్టర్ కార్యక్రమం, క్వాంటమ్ మిషన్ వంటివి భారతదేశాన్ని కొత్త తరం టెక్నాలజీ సరిహద్దుల్లోకి నడిపిస్తున్నాయి.

### యుద్ధ వ్యతిరేక ప్రభావం దేశంపై పడకుండా చర్యలు

- రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం పెరిగే నాటికి అంతర్జాతీయ విపణిలో యూరియా బ్యాగ్ ధర రూ.3,000కి చేరింది. కాని ప్రభుత్వం కేవలం రూ.300 నామ మాత్రపు ధరకే రైతులకు అది అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది.
- ఈ సారి కూడా పౌరుల జీవితాలపై యుద్ధ ప్రభావం అతి తక్కువగా ఉండేందుకు అందుబాటులో ఉన్న ప్రతీ ఒక్క ప్రయత్నం చేస్తోంది.

### ఆకాంక్షాపూరిత జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

అభివృద్ధి చక్ర భ్రమణంలో వెనుకబడిపోయిన వారిని పాలనా యంత్రాంగం కీలక ప్రాధాన్యతలతో ప్రభుత్వం అనుసంధానం చేసింది. ఇళ్లు, రోడ్లు, పాఠశాలలు, ఆస్పత్రుల వంటి కీలక మౌలిక వసతుల నిర్మాణంలో వేగం పెంచేందుకు నేడు ఆకాంక్షాపూరిత జిల్లాల కార్యక్రమం, ఆకాంక్షాపూరిత బ్లాక్‌ల కార్యక్రమం, పిఎం-జన్‌మన్ పథకం వంటి ప్రత్యేక కార్యక్రమాలు జోరుగా అమలు జరుగుతున్నాయి.

### నక్సలిజం

2013 నాటికి దేశంలో 180కి పైగా మావోయిస్టు ప్రభావిత జిల్లాలుండేవి. నేడు అలాంటి జిల్లాల సంఖ్య ఒక అంకెకు దిగి వచ్చింది. ఫలితంగా ఒకప్పుడు భయోత్పాతం నీడలో మనుగడ సాగించడం తప్పనిసరి అయిన ప్రాంతాలు నేడు అభివృద్ధి పథంలో

## 40 రెట్లు పెరిగిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం

- నేడు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం మొత్తం ఇంధన ఉత్పత్తి సామర్థ్యంలో సగానికి చేరింది.

దాటిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం **250** గిగావాట్లు

- దేశీయ అవసరాలకు విద్యుత్ బదులుగా గ్యాస్‌ను గరిష్ఠ స్థాయిలో ఉపయోగించడాన్ని ప్రోత్సహించేందుకు "పిఎం-సూర్యఘర్ : ముఫ్త్ బిజిలీ యోజన" (ఉచిత విద్యుత్ పథకం) అమలులోకి తెచ్చాం. ఈ పథకం కింద ఇప్పటివరకు 30 లక్షల గృహాలు రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నాయి.
- గోబర్‌ధన్ పథకం కింద కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్నాం. నేటి వరకు 100 ప్లాంట్లు దేశవ్యాప్తంగా పని చేస్తున్నాయి. మరో 600 ప్లాంట్లపై పనులు సాగుతున్నాయి.

**భారత సోలార్ ఇంధన సామర్థ్యం**






నూతన శక్తితో పురోగమిస్తున్నాయి.

**కలలను వాస్తవంగా మార్చుకుంటున్న భారత్...**

నేడు భారతదేశం కేవలం కలలు కనడంలేదు. వాటిని సాకారం చేసుకుంటోంది. అందుకే "భారతదేశం కేవలం పురోగమించడంలేదు, తదుపరి సోపానం ఎక్కేందుకు ముందుకు సాగుతోంది" అని ప్రపంచం యావత్తు అంటోంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో మనందరం కలిసికట్టుగా పని చేసినట్టయితే సంక్షోభాన్ని ఎదుర్కొనే సామర్థ్యం దేశానికి అసాధారణంగా పెరుగుతుంది అన్న విషయం మనందరం గమనించాం. నేడు దేశం మరో సవాలు ఎదుర్కొంటోంది. ఈ సమయంలో జాతీయ ప్రయోజనాలే ప్రధానంగా చేసుకుని మనందరం కలిసికట్టుగా పని చేయాలి.

**పురోగతిలో కొత్త దశ**


నేడు దేశం డిజిటల్ మౌలిక వసతుల్లో కొత్త శకంలోకి పయనిస్తోంది. డిజిటల్ చెల్లింపులను యుపిఐ తదుపరి దశకు తీసుకువెళ్లింది. నేడు రియల్-టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన దేశంగా భారత్ మారింది. నేడు దేశ పురోగమన వేగాన్ని పరిశీలించినట్టయితే దాన్ని ఆపడం ఎవరికీ సాధ్యం కాదనిపిస్తోంది. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నేడు పై స్థాయికి చేరాయి. ఒక కల సాకారం చేసుకున్నట్టయితే కొత్త కలలు, కొత్త ఆకాంక్షలు పుట్టుకొస్తాయన్న విషయం నాకు తెలుసు. 140 కోట్ల మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలు సాకారం అవుతాయి. ప్రతీ రంగంలోనూ భారత్ స్వయం-సమృద్ధం అవుతుంది. ఎలాంటి పరిస్థితుల్లో అయినా భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారి తీరుతుంది. ●

ముఖపత్ర కథనం

జాతీయ సముద్ర
దినోత్సవ ప్రత్యేకం



# పునరుజ్జీవనం దిశగా భారత సముద్ర సామర్థ్యం



*భారత్ ఒకనాడు ప్రపంచంలోనే అత్యంత సంపన్న, శక్తిమంతమైన దేశాలలో ఒకటిగా పరిగణనలో ఉండేది. దేశానికిగల ఆనాటి బలమైన సముద్రాధిపత్యమే ఇందుకు కారణం. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక సుదీర్ఘ కాలం ఈ రంగంలోని అపార సామర్థ్యానికి సముచిత ప్రాధాన్యం లభించలేదు. కానీ, మారుతున్న ప్రపంచ పరిస్థితుల నడుమ తన మహోన్నత సముద్ర చరిత్ర స్ఫూర్తితో నవ భారత్ నేడు ఉన్నత శిఖరాలకు దూసుకెళ్తోంది. ఆధునిక రేవుల నిర్మాణం, సముద్ర అనుసంధానం మెరుగుదల, అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పనతో సముద్ర రంగానికి కొత్త ఊపిరులూదుతోంది. వాణిజ్య, పారిశ్రామిక వృద్ధిని వేగిరపరుస్తూ- జాతీయ భద్రత, ప్రపంచ పోటీతత్వం, వ్యూహాత్మక స్వావలంబన దిశగా నవ్యోత్తేజం నింపుతోంది...*

*జాతీయ సముద్ర దినోత్సవం (ఏప్రిల్ 5) సందర్భంగా గత 11 ఏళ్లలో ప్రపంచ కీలక సముద్ర శక్తులలో ఒకటిగా భారత్ రూపాంతరీకరణకు దోహదం చేసిన కొన్ని ప్రధాన విజయాల గురించి తెలుసుకుందాం. ముఖ్యంగా ఈ అవిరళ కృషి నేపథ్యంలో 2047 నాటికి సముద్ర రంగంలో భారత్ దాదాపు ₹8 ట్రిలియన్ల దాకా పెట్టుబడులను ఆకర్షించనుంది. అంతేకాకుండా దాదాపు 1.5 కోట్ల కొత్త ఉద్యోగాలు యువతరానికి అందివస్తాయి. తదనుగుణంగా "సముద్ర అమృత కాలం" ప్రణాళికతో నవ భారత్ ఇప్పుడు 'వికసిత భారత్' సంకల్ప సాధన వైపు శరవేగంగా పురోగమిస్తోంది...*

**భా**రత సముద్ర శక్తికి వేల ఏళ్ల స్వర్ణ చరిత్ర ఉంది. వందల ఏళ్ల కిందట సాంకేతిక పరిజ్ఞానం పెద్దగా అభివృద్ధి చెందని, పరిమిత వనరులున్న కాలంలోనే సింధుదుర్గం వంటి అనేక కోటలను భారత్ నిర్మించింది. నేడు 11,000 కిలోమీటర్లకు పైగా తీర రేఖ మాత్రమేగాక ప్రపంచ ప్రధాన వాణిజ్య మార్గాల పరంగా భారత్‌కు వ్యూహాత్మక స్థానముంది. కాబట్టి, భారత్‌లో రేవుల ఆధారిత ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలున్నాయి. అందుకే, ఆనాటి స్వర్ణయుగ పునరుజ్జీవన దిశగా నేటి నవ భారత్ కొత్త అధ్యాయం లిఖిస్తోంది. మన సముద్ర సామర్థ్య ప్రాధాన్యాన్ని భారత ధార్మిక గ్రంథాలే కాకుండా ఆధునిక రచనలు కూడా విశదీకరిస్తున్నాయి. ఘనమైన ఈ పూర్వ చరిత్ర ప్రేరణగా సముద్ర రంగ మౌలిక సదుపాయాల కల్పనలో సరికొత్త విజయాలను దేశం నమోదు చేస్తోంది. దేశవ్యాప్తంగా సముద్ర మౌలిక సదుపాయాల వ్యవస్థ బలోపేతానికి నిరంతర కృషి కొనసాగుతోంది. గడచిన దశాబ్దంలో భారత ప్రధాన ఓడరేవుల సామర్థ్యం రెట్టింపును మించింది. రేవులతో అనుసంధాన బలోపేతం లక్ష్యంగా వేల కిలోమీటర్ల మేర కొత్త రహదారులు నిర్మితమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిత "సౌభాగ్యం కోసం రేవులు", "ప్రగతి కోసం రేవులు" నినాదంతో క్షేత్రస్థాయిలో మార్పులు శ్రీకారం చుట్టుకున్నాయి. తద్వారా "ఉత్పాదకత కోసం రేవులు" నినాదం సాకారమవుతోంది. అలాగే, తీర ప్రాంత రవాణాను ఆధునికీకరిస్తూ అంతర్గత జలమార్గాల అభివృద్ధిలోనూ గణనీయ మార్పులు వస్తున్నాయి. భారత సముద్ర సామర్థ్యం బలమైనదిగా ఉన్నపుడు దేశంతోపాటు ప్రపంచం కూడా ఎనలేని ప్రయోజనాలు పొందిందని చరిత్ర సాక్షిగా స్పష్టమవుతోంది. ఈ దృక్కోణంతోనే సముద్ర రంగం బలోపేతానికి దశాబ్దం నుంచీ వ్యవస్థీకృత కృషి కొనసాగుతోంది.

## సుసంపన్న చరిత్ర పునరుద్ధరణ

అనాదిగా ఘన సముద్ర వారసత్వంగల భారత్ నౌకా నిర్మాణం, తీర వాణిజ్యం పరంగా ప్రపంచ ప్రసిద్ధి పొందింది. చోళులు, మరాఠాల వంటి శక్తిమంతులైన రాజవంశాలు ఈ నేలను పరిపాలించాయి. దేశ సౌభాగ్యం, సామర్థ్యాల రీత్యా శక్తిసంపన్న నౌకాదళం, విస్తృత వాణిజ్యం, వ్యూహాత్మక ప్రతిభ కీలక పాత్ర పోషించాయి.

*పశ్చిమాసియా ప్రాంతంలో ఘర్షణల ఫలితంగా సముద్ర రంగ స్థితిగతులు నానాటికీ మారిపోతున్న దృష్ట్యా కేంద్ర రేవులు, నౌకా వాణిజ్యం, జలమార్గాల మంత్రిత్వ శాఖ దేశ పర్యవేక్షణ, సంసిద్ధతలను మరింత బలోపేతం చేసింది. భారత నౌకల, నావికుల భద్రతకు భరోసాతోపాటు నిరంతరాయ సముద్ర వాణిజ్యం కొనసాగింపే దీని లక్ష్యం.*



సముద్రాలు అపార అవకాశాలకు వారధులనే వాస్తవాన్ని వారి దూరదృష్టి మనకు స్పష్టం చేసింది. అయితే, సుదీర్ఘ కాలంపాటు పాత చట్టాలు, పరిమిత సామర్థ్యంతో భారత సముద్ర రంగం కష్టనష్టాలకు గురికావాల్సి వచ్చింది. ఈ దుస్థితిని చక్కదిద్దడం కోసం 2014లో దీర్ఘకాలిక ప్రయోజనాలపై దృష్టి సారిస్తూ ఓ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో 11 ఏళ్లుగా గణనీయ మార్పులతో ఆధునిక రూపం సంతరించుకున్న భారత సముద్ర రంగం ఇప్పుడు ప్రపంచ విశ్వాసం చూరగొంటూ జాతీయ ప్రతిష్ఠకు ప్రతీకగా మారింది. భారత తీర ప్రాంతాలు ఆధునిక నాగరికతకు పట్టుగొమ్మలు. అలాగే, వేల ఏళ్ల నుంచీ కీలక వాణిజ్య కేంద్రాలుగా పరిఢవిల్లిన ఈ తీరాలు ప్రపంచంతో భారత్‌ను అనుసంధానించాయి. మన దేశ సౌభాగ్యానికి కీలక పునాది సముద్ర సామర్థ్యమే! ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వయంగా సముద్ర వాణిజ్యాన్ని, సామర్థ్యాన్ని సమున్నత శిఖరాలకు చేర్చడమే ఇందుకు నిదర్శనం. ఈ రంగంలో ఆయన కొత్త విధానాలను రూపొందించి, దేశ పురోగమనానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత సముద్ర శక్తి ఒకనాడు ఎంత గొప్పదంటే- మరాఠా నౌకా దళాధిపతి (దర్యా సరంగ్) కన్హోజీ ఆంగ్రే ఈస్ట్ ఇండియా కంపెనీ నావికాదళాన్ని తిరుగులేని రీతిలో శాసించాడు. కానీ, స్వాతంత్ర్యం తర్వాత ఆ ఘనమైన వారసత్వం నిర్లక్ష్యానికి గురై పారిశ్రామికాభివృద్ధి నుంచి వాణిజ్యం దాకా భారత్ ఎంతగానో వెనుకబడింది. భారత్ ఒకనాడు దుర్నిరీక్ష్య సముద్ర శక్తిగా, ప్రపంచంలోనే అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రంగా విలసిల్లింది. మన తీర రాష్ట్రాలలో నిర్మితమైన నౌకలు దేశీయ, ప్రపంచ వాణిజ్యానికి ఇతోధికంగా తోడ్పడ్డాయి. భారత్‌లో నిర్మించిన నౌకలు ఆరు దశాబ్దాల కిందట కూడా ఉపయోగంలో ఉన్నాయి. ఆనాడు భారత ఎగుమతి-దిగుమతులలో 40 శాతానికిపైగా దేశీయ నిర్మిత నౌకల ద్వారానే సాగేవి. కానీ, కాలక్రమంలో భారత నౌకా రంగం నిర్లక్ష్యానికి గురైంది. నౌకా నిర్మాణంపై దృష్టి సారించే బదులు విదేశీ నౌకలను అద్దెకు తీసుకోవడం మెరుగనే భావన చాలాకాలం రాజ్యమేలింది. ఫలితంగా దేశంలో నౌకా నిర్మాణ వ్యవస్థ స్తబ్దతకు గురై, విదేశీ నౌకలపైనే అధికంగా ఆధారపడాల్సి వచ్చింది. ఫలితంగా 5-6 దశాబ్దాల

**"రేవుల ఆధారిత అభివృద్ధి కోసం 11 ఏళ్ల కిందట మేం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భారత్ నేడు విశేష విజయం సాధిస్తోంది. దేశవ్యాప్తంగా భారీ నౌకల కోసం భారీ రేవులను కూడా నిర్మిస్తున్నాం. ముఖ్యంగా సాగరమాల వంటి కార్యక్రమాల ద్వారా రేవుల అనుసంధానాన్ని మెరుగుపరుస్తున్నాం."**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

కిందట భారత వాణిజ్యంలో 40 శాతందాకా గల దేశీయ నౌకల వాటా 5 శాతానికి పడిపోయింది.. అంటే– 95 శాతం వాణిజ్యం విదేశీ నౌకల ద్వారానే సాగింది.

సంక్షిప్తంగా చెబితే– భారత్ అప్పట్లో వాణిజ్య రవాణా వ్యయం కింద ఏటా ₹6 లక్షల కోట్ల దాకా విదేశీ నౌకా కంపెనీలకు చెల్లించేది. అంటే– ఈ రంగం పునరుజ్జీవనం కోసం దశాబ్దం కిందట ప్రయత్నాలు మొదలయ్యే నాటికి నౌకా రవాణా వ్యయం ప్రస్తుత రక్షణ బడ్జెట్తో సమానం! రవాణా వ్యయం కింద చెల్లించిన ఈ నిధులను దేశీయ నౌకా నిర్మాణ పరిశ్రమలో తొలి పెట్టుబడిగా పెట్టి ఉంటే, ప్రపంచమే ఇవాళ భారత నౌకలపై ఆధారపడి ఉండేది. తద్వారా లభించే ఆదాయం ఇతరత్రా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు తగినన్ని నిధులను సమకూర్చేది. ఇలాంటి అనుభవం నుంచి నేర్చిన పాఠాల ప్రాతిపదికన నేటి నవ భారత్ తన సామర్థ్యాన్ని, ప్రతిష్ఠను గుర్తించింది. మౌలిక సదుపాయాల కల్పనలో వరుస విజయాలతో సముద్ర రంగం ఇవాళ భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది. ఈ మేరకు భారత నౌకా వాణిజ్యం పరిమాణం పరంగా సుమారు 95 శాతం, విలువ పరంగా 70 శాతం మేర మద్దతిస్తోంది. ఈ ముందంజకు నౌకా నిర్మాణ రంగమే కేంద్రకం కాబట్టి, దీన్ని “భారీ ఇంజనీరింగ్ మూలస్తంభం”గా వ్యవహరిస్తున్నారు. ఈ రంగం ఇప్పుడు ఉద్యోగాల కల్పనతోపాటు పెట్టుబడులకు గణనీయంగా తోడ్పడుతూ జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబన, వాణిజ్యం, ఇంధన సరఫరా వ్యవస్థల గరిష్ఠీకరణను కూడా మెరుగుపరుస్తోంది.

దేశంలో నౌకా నిర్మాణంతోపాటు పౌరులకు ఉపాధి కల్పన దిశగానూ కేంద్ర ప్రభుత్వం అగ్ర ప్రాధాన్యమిచ్చింది. ఈ దిశగా ₹లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడంతో రేవుల సామర్థ్యం రెట్టింపై, ప్రైవేట్ పెట్టుబడులు పెరగడమే కాకుండా రేవుకు నౌకల రాక–పోక వ్యవధి తగ్గింది. తద్వారా వ్యయం దిగివచ్చి, పరిశ్రమలతోపాటు వ్యాపారులకు లబ్ధి చేకూరింది. గుజరాత్లోని లోథాల్లో బయల్పడిన సింధు లోయ నాగరికత నాటి రేవు నేటి భారత ఘన వారసత్వానికి ప్రతీక. ఒకానొక సమయంలో 80కిపైగా దేశాల నౌకలు సూరత్ రేవులో లంగరు వేసేవి. సముద్ర సామర్థ్యమే ఆయుధంగా దక్షిణాసియాలోని అనేక దేశాలకు చోళ సామ్రాజ్యం తన వాణిజ్య కార్యకలాపాలను విస్తరించింది. కాబట్టే, భారత్పై దాడి సందర్భంగా విదేశీ శక్తులు ఈ సముద్ర సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ప్రథమ లక్ష్యంగా పెట్టుకున్నాయి.

> **భారత్లో దశాబ్దం నుంచీ సాగుతున్న సంస్కరణల పయనానికి షిప్పింగ్ రంగ సంస్కరణలు కొనసాగింపు మాత్రమే. ఈ నేపథ్యంలో ఒకసారి మనం 10 లేదా 11 ఏళ్లు వెనక్కు చూస్తే, భారత సముద్ర రంగ చారిత్రక రూపాంతరీకరణ స్పష్టమవుతుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




# భారత సముద్ర రంగం

***భారత్ సామర్థ్యం, స్థిరత్వం, పురోగమనానికి సముద్ర రంగం ప్రతీక. దేశంలోని 13 తీర రాష్ట్రాలు, 11,098 కిలోమీటర్ల తీరరేఖ, సుమారు 1,300 దీవులు, 2.37 మిలియన్ చదరపు కిలోమీటర్ల ప్రత్యేక ఆర్థిక మండలం దేశాన్ని, సహజ సముద్ర శక్తిగా నిలుపుతున్నాయి.***

| 11,098 | 13 | 1,300 |
|---|---|---|
| కిలోమీటర్ల పొడవైన తీర రేఖ | తీర రాష్ట్రాలు | దీవులు |

**23.7** లక్షల చదరపు కిలోమీటర్ల ప్రత్యేక ఆర్థిక మండలం



## సుసంపన్న చరిత్ర

భారత సముద్ర చరిత్ర లోథాల్ (ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన రేవు)తో ముడిపడి ఉంది. ఇది సింధు లోయ నాగరికతలో అంతర్భాగమై మెసపొటేమియాతో వాణిజ్యం నిర్వహించింది. లోథాల్లో బయల్పడిన డ్రై డాక్ క్రీస్తుపూర్వం 2400 సంవత్సరాల నాటిది. ప్రపంచంలో నౌకలు నిలపడానికి, మరమ్మతు చేయడానికి ఉపయోగించిన తొలి కేంద్రంగా ఇది పరిగణనలో ఉండేది.



## సముద్రం రంగమంటే ఏమిటి?

'సముద్ర రంగం' అంటే– ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సముద్రాధారిత పరిశ్రమలు, నౌకాయానం, వాణిజ్యం, నౌకా నిర్మాణం, సముద్ర భద్రత.



**"భారత చరిత్ర అంటే- సముద్ర సామర్థ్య చరిత్రే! నేటితో పోలిస్తే వందల ఏళ్ల కిందట సాంకేతికత, వనరులు లేని రోజుల్లోనే సముద్రాంతర్భాగంలో సింధు దుర్గ్ వంటి పలు కోటలను మనం నిర్మించాం. భారత సముద్ర శక్తికి వేల ఏళ్ల చరిత్ర ఉంది. లోథాల్లో బయల్పడిన సింధు లోయ నాగరికత నాటి ఓడ రేవు మన ఘన సముద్ర వారసత్వానికి ప్రతీక."**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

పడవలు, ఓడల నిర్మాణంలో సముపార్జించిన ఖ్యాతి భారత్కు ఓ కీలక సంపద. కానీ, ఆ కళ, నైపుణ్యం... అన్నీ స్తంభించి, సముద్రాలపైనే కాకుండా వ్యూహాత్మక ఆర్థిక శక్తిపైనా భారత్ నియంత్రణ కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రగతి పథంలో పయనిస్తున్న దేశం కోల్పోయిన అలనాటి వైభవ పునరుద్ధరణ దిశగా దూసుకెళ్తోంది. దీనికి అనుగుణంగా సముద్రాలు, వాటితో ముడిపడిన రంగాలన్నిటి మీదా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మొత్తం మీద భారత్ నేడు నీలి ఆర్థిక వ్యవస్థకు అద్భుతంగా చేయూతనిస్తోంది. 'సాగరమాల' కార్యక్రమం కింద రేవుల ఆధారిత అభివృద్ధిలో భారత్ నేడు తలమునకలై ఉంది. సముద్ర రంగ ప్రణాళిక కింద తన సముద్ర సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వేగంగా ముందడుగు వేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల– "భారత్కు గొప్ప సముద్ర వారసత్వం ఉంది. మన మత్స్యకారులు, ప్రాచీన రేవు నగరాలే ఈ వారసత్వ ప్రతీకలు. భావ్నగర్, సౌరాష్ట్ర ఇందుకు ప్రధాన ఉదాహరణలు. ఈ వారసత్వాన్ని భావితరాల కోసం పరిరక్షించడంతోపాటు ప్రపంచానికి మన సామర్థ్యం



## సముద్ర ఆర్థిక వ్యవస్థ

# సముద్ర మార్గాల్లో భారత ఆర్థిక శక్తి స్రవంతి

*భారత ఆర్థిక శక్తి నేడు సముద్ర మార్గాల్లో ప్రవహిస్తోంది. దేశ వాణిజ్యంలో దాదాపు 95 శాతం, విలువలో 70 శాతం ఈ మార్గాల ద్వారానే సమకూరుతోంది.*

**60%**

జీడీపీ వాటా తీర ప్రాంత రాష్ట్రాల నుంచే వస్తోంది.

అంతేగాక దాదాపు 8 కోట్ల మంది ప్రజలు జీవనోపాధి కోసం సముద్రంపైనే ఆధారపడి ఉన్నారు.

**10%**

సముద్ర వాణిజ్యాన్ని భారత్ నియంత్రిస్తోంది

**2047**

కల్లా దీన్ని త్రిగుణం చేయడమే లక్ష్యం.

**భారత్ ఇప్పుడు ప్రపంచ మత్స్య ఉత్పాదనలో 8 శాతం వాటాతో రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదారుగా ఉంది. మత్స్య రంగం సుమారు 3 కోట్ల మందికి జీవనోపాధి కల్పిస్తూ ఎగుమతులకు గణనీయంగా తోడ్పడుతోంది.**



భారతదేశ మత్స్య రంగం సుమారు 3 కోట్ల మంది ప్రజల జీవనోపాధికి అండగా నిలుస్తూ, ఎగుమతులకు గణనీయంగా తోడ్పాటును అందిస్తోంది.

> **సామర్థ్యం, అనుసంధానం మెరుగు దిశగా గణనీయ కృషి కొనసాగుతోంది. ఆ మేరకు మన రేవులను తీర ఆర్థిక మండలాలు, రేవు ఆధారిత ఆధునిక నగరాలు, పారిశ్రామిక పార్కులతో మనం ఏకీకృతం చేస్తున్నాం. దీనివల్ల పారిశ్రామిక పెట్టుబడులు పెరగడమేగాక రేవుల సమీపాన అంతర్జాతీయ తయారీ కార్యకలాపాలకు ప్రోత్సాహం లభిస్తుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ప్రదర్శించేందుకు వీలుగా లోథాల్లో ఒక అద్భుత సముద్ర రంగ మ్యూజియం నిర్మితమవుతోంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దదిగా రికార్డులకు ఎక్కుతుంది. 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' తరహాలో దేశానికి కొత్త గుర్తింపు తెస్తుంది" అన్నారు.

### సముద్ర రంగంలో ప్రపంచ అగ్రాసనానికి బాటలు

నవ భారత్ తన లక్ష్యాలన్నిటినీ గడువుకు ముందుగానే సాధిస్తోంది. ఇందులో రేవుల ఆధారిత అభివృద్ధి దిశగా 11 ఏళ్ల కిందట నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భారత్ గణనీయ విజయాలు సాధిస్తోంది. భారీ నౌకలు నిలిపేందుకు వీలుగా దేశమంతటా భారీ రేవుల నిర్మాణం కొనసాగుతోంది. మరోవైపు సాగరమాల వంటి కార్యక్రమాలు రేవులతో అనుసంధానాన్ని మెరుగుపరుస్తున్నాయి. గత 11 సంవత్సరాలలో భారత్ తన రేవుల సామర్థ్యాన్ని రెట్టింపు చేసింది. అయితే, 2014కు ముందు ఓడల రాక-పోకల వ్యవధి రెండు రోజులు కాగా, ఇప్పుడు 60 శాతం దాకా తగ్గి, ఒక రోజుకన్నా దిగువకు చేరింది. దేశవ్యాప్తంగా కొత్త, భారీ రేవులు నిర్మితమవుతున్నాయి. కేరళంలో ఇటీవలే దేశంలోనే

# సముద్ర ప్రణాళిక

## సముద్ర ప్రణాళికలో భారత్ భవితవ్యం

*ప్రపంచ సముద్ర శక్తిగా తన స్థానం సుస్థిరం చేసుకోవడం లక్ష్యంగా భారత్ నిరంతరం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా సముద్ర రంగంలో 2030 నాటికి దేశం ఎంత శక్తిమంతంగా నిలదొక్కుకోగలదనే అంశం ఆధారంగా ఒక ప్రణాళిక ఆవిష్కృతమైంది. అలాగే, 2047 నాటికి వికసిత భారత్ ఒక సముద్ర శక్తిగా ఎంత పటిష్ఠంగా ఉండగలదో నిర్వచించడానికీ బృహత్ ప్రణాళిక సిద్ధం కావడంతో ఆ దిశగా కృషి మొదలైంది.*




### భారత సముద్ర ప్రణాళిక-2030 (ఎంఐవి)

మన సముద్ర రంగ సర్వతోముఖాభివృద్ధికి 'భారత సముద్ర ప్రణాళిక-2030' ఓ సమగ్ర చట్రాన్ని నిర్దేశించింది. ఇందులో రేవులు, నౌకా వాణిజ్యం, జలమార్గాలు భాగంగా ఉంటాయి. భారత్‌ను ప్రపంచ సముద్ర రంగంలో అగ్రస్థానాన నిలపడం లక్ష్యంగా 150 కార్యక్రమాలను 'ఎంఐవి-2030' నిర్దేశిస్తోంది.

### సముద్ర రంగ అమృతకాలం 2047

*భారత్ తన వాణిజ్య అవసరాల కోసమే కాకుండా సముద్ర రంగ అగ్రశక్తిగా ఎదగడానికీ సిద్ధమవుతోంది. ఈ లక్ష్యం కింద భారత సముద్ర సామర్థ్య పునరుజ్జీవనానికి దీర్ఘకాలిక కార్యక్రమంగా 'సముద్ర రంగ అమృతకాల ప్రణాళిక-2047ను రూపొందించుకుంది. దీనికింద రేవులు, తీరప్రాంత నౌకాయానం, అంతర్గత జలమార్గాలు, నౌకా నిర్మాణం, కాలుష్య రహిత షిప్పింగ్ కార్యక్రమాల కోసం సుమారు ₹80 లక్షల కోట్ల పెట్టుబడి అవసరమని అంచనా వేసింది.*



> **ప్రపంచ సముద్ర వాణిజ్యంలో భారత్ వాటా నేడు కేవలం 10 శాతమే. దీన్ని మనం సాధ్యమైనంత మేర పెంచుకోవాలి. అంటే, మన వాటాను 2047 నాటికి మూడు రెట్లు చేయాలి... చేయగలం కూడా.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

తొలి లోతైన జల కంటైనర్ల రవాణా రేవు కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్రలో ₹75,000 కోట్లకు పైగా వ్యయంతో వఢవాన్ రేవు నిర్మాణంలో ఉంది. ఇది ప్రపంచంలోని 10 అగ్రశ్రేణి రేవులలో ఒకటిగా రికార్డులకెక్కుతుంది. ప్రపంచ నౌకా వాణిజ్యంలో భారత్ వాటా నేడు 10 శాతమే కాగా, 2047కల్లా దీన్ని దాదాపు మూడింతలు పెంచాలని భారత్ లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఆ మేరకు ₹8 ట్రిలియన్ల పెట్టుబడులతోపాటు 1.5 కోట్ల ఉద్యోగాల సృష్టితో సముద్ర రంగంలో ప్రపంచ అగ్రశక్తిగా ఎదగడానికి సిద్ధమైంది. నౌకా వాణిజ్యం పెరిగేకొద్దీ, ఓడలలో పనిచేసే నావికుల సంఖ్య కూడా పెరుగుతోంది. కఠిన శ్రమకోర్చి పనిచేసే ఈ సిబ్బంది, నిపుణులు నౌకలను నడపడంతోపాటు ఇంజన్లు, యంత్ర పరికరాలను సమర్థంగా నిర్వహిస్తూ లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలను

# సముద్ర రంగ మౌలిక సదుపాయాలు

## బలోపేతం అవుతున్న భారత సముద్ర సామర్థ్యం

*భారత్ భవిష్యత్తుకు సముద్రాలతో విడదీయరాని అనుబంధం ఉంది. అందుకే, దేశ సుసంపన్న సముద్ర వారసత్వాన్ని, సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించారు. ఈ రంగంలో మౌలిక సదుపాయాల బలోపేతంపై నిశితంగా దృష్టి సారించారు. తదనుగుణంగా చేపట్టిన సంస్కరణలు నౌకా నిర్మాణం, కాలుష్య రహిత షిప్పింగ్‌లో విస్తృత ఫలితాలిస్తున్నాయి...*




**₹69,725 కోట్ల** విలువైన సమగ్ర ప్యాకేజీకి ఆమోదం ద్వారా నౌకా నిర్మాణ, సముద్ర రంగ వ్యవస్థ పునరుజ్జీవనానికి చర్యలు

ఈ ప్యాకేజీ కింద 'నౌకా నిర్మాణ ఆర్థిక సహాయ పథకం' (ఎస్బీఎఫ్ఏఎస్) 2036 మార్చి 31 వరకూ పొడిగింపు.


### నౌకా వాణిజ్యం

**భారత నౌకా వాణిజ్య సామర్థ్యం (స్థూల టన్నేజీ) పెరుగుదల 35 శాతం**


*(సామర్థ్యం మిలియన్ జీటీలలో)*





**భారత పతాకంతో ప్రయాణించే నౌకలు/ ఓడల సంఖ్య**




**ఓడల నావికా సిబ్బంది సంఖ్యలో 174 శాతం పెరుగుదల నమోదు**





**సముద్ర రంగంలో మహిళా నావికుల సంఖ్య**








పర్యవేక్షిస్తారు. ఓ దశాబ్దం కిందట ఈ సిబ్బంది సంఖ్య 1,25,000 కన్నా తక్కువ కాగా, నేడు 3,00,000 దాటింది. దేశ యువతకు ఉపాధి అవకాశాలతోపాటు ప్రపంచానికి అత్యధికంగా నావికులను అందించే మూడు అగ్ర దేశాల జాబితాలో భారత్ నేడు స్థానం సంపాదించింది. ఒకనాడు ఉదాసీనతకు గురైన ఈ రంగం ఇప్పుడు వికసిత భారత్‌కు పునాదిగా రూపొందుతోంది. ఈ పురోగమనంలో ప్రధానంగా తమిళనాడు సహా దక్షిణ భారత ప్రాంతం అత్యధిక ప్రయోజనం పొందుతోంది. తమిళనాడులో 3 ప్రధాన, 12కుపైగా




చిన్న రేవులున్నాయి. దక్షిణ భారతంలోని దాదాపు అన్ని రాష్ట్రాల తీర రేఖ అపార సామర్థ్యంతో అనుసంధానితమైంది. సముద్ర, అంతర్గత జల రవాణా రంగ పురోగమనం తమిళనాడు వంటి రాష్ట్ర ప్రగతిగానూ రూపాంతరం చెందుతోంది.

గడచిన పదేళ్లలో భారత్ రవాణా రంగ పనితీరు సూచీ అనేక స్థానాలు ఎగువకు దూసుకెళ్లి, 38వ స్థానానికి చేరింది. ఈ దశాబ్ద కాలంలో రేవుల సామర్థ్యం రెట్టింపైంది. జాతీయ జలమార్గాలు 8 రెట్లు విస్తరించగా, భారత్లో నౌకా ప్రయాణిక రవాణా కూడా 4 రెట్లు ఇనుమడించడమేగాక నావికా సిబ్బంది సంఖ్య కూడా రెట్టింపైంది. అంతేకాకుండా 'మహాసాగర్ సముద్ర ప్రణాళిక' వేగంగా అమలవుతోంది. తదనుగుణంగా ప్రపంచంలో ఏ మూలనైనా మానవతా సహాయం అందించడంలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఆఫ్రికా నుంచి ఆగ్నేయాసియా దాకా దేశాలన్నీ విపత్తుల వేళ భారత్ను ఆపద్బంధువుగా, మిత్ర దేశంగా పరిగణిస్తున్నాయి. మన పొరుగు దేశం మాల్దీవ్స్ 2014లో మంచినీటి సంక్షోభంతో సతమతమైనపుడు భారత్ 'ఆపరేషన్ నీర్' ద్వారా భారత నావికాదళం అక్కడికి పరిశుభ్ర



## సాగరమాల కార్యక్రమం

సాగరమాల కార్యక్రమం కింద దేశంలో ₹5.79 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 839 ప్రాజెక్టులకు ఆమోదముద్ర పడింది. వీటిలో 119 ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అమలవుతున్నాయి.

**280** ప్రాజెక్టులు పూర్తయ్యాయి.


**₹1.42** లక్షల కోట్ల దాకా పెట్టుబడులు పెట్టారు.

- 209 ప్రాజెక్టులు ₹1.62 లక్షల కోట్ల అంచనా వ్యయంతో అమలులో ఉండగా, ₹2.75 లక్షల కోట్ల విలువైన 353 ప్రాజెక్టుల పనులు వివిధ దశల్లో ఉన్నాయి.
- 106 రేవుల ఆధునికీకరణ ప్రాజెక్టులు ₹35,423 కోట్ల వ్యయంతో పూర్తయ్యాయి.
- 96 రేవుల (రహదారి-రైలు) అనుసంధాన ప్రాజెక్టులను ₹58,628 కోట్లతో పూర్తిచేశారు.
- 9 రేవు ఆధారిత పారిశ్రామికీకరణ ప్రాజెక్టులు ₹45,865 కోట్లతో పూర్తికాగా, దీనికింద 8,000 ఎకరాలకు పైగా భూమి వినియోగంలోకి వచ్చింది.
- 81 తీర ప్రాంత సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులను ₹11,573 కోట్ల వ్యయంతో ప్రారంభించగా ₹2,000 కోట్ల విలువైన 23 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.
- 12 ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టులను ₹1,078 కోట్లతో పూర్తి చేయగా, వీటి ద్వారా 35,000 మందికి పైగా మత్స్యకారులకు లబ్ధి చేకూరింది.

> నౌకా వాణిజ్య రంగంలో మానవ వనరుల రీత్యా భారత్ అగ్రస్థానంలో ఉంది. గడచిన దశాబ్దంలో భారత నావికుల సంఖ్య 1.25 లక్షల నుంచి 3 లక్షలు దాటింది. ప్రపంచంలోని ఏ తీరప్రాంతంలో నౌకను చూసినా ఇవాళ భారత నావికా సిబ్బంది కనీసం ఒకరిద్దరైనా కనిపిస్తారు. కాబట్టే, సముద్ర నావికుల సంఖ్య పరంగా భారత్ ప్రపంచంలోని మూడు అగ్ర దేశాలలో ఒకటిగా నిలిచింది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

- 18 పట్టణ జల రవాణా సంబంధిత ప్రాజెక్టులను ₹640 కోట్లతో పూర్తి చేయడం వల్ల రహదారి, రైలు మార్గాల్లో సరక రవాణాపై ఒత్తిడి తగ్గింది.
- 8 ప్రత్యేక తీరప్రాంత బెర్తులను ₹430 కోట్లతో నిర్మించారు.


కేపెక్స్ (మూలధన వ్యయం) పెరుగుదల 228 శాతం






## భారత ప్రధాన ఓడరేవులు

ప్రతీకాత్మక మ్యాప్




**12**
ప్రధాన రేవులు ప్రభుత్వ నిర్వహణలో ఉన్నాయి

**217**
చిన్న, మధ్యతరహా రేవులున్నాయి.

### నావికాదళం బడ్జెట్

**49,623** కోట్ల రూపాయలు — 2020-21

**1,03,548** కోట్ల రూపాయలు — 2025-26






## ఇనుమడిస్తున్న వ్యూహాత్మక ప్రాధాన్యం

### ఐఎన్ఎస్ విక్రాంత్

తొలి దేశీయ విమాన వాహక యుద్ధనౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్' 2022 సెప్టెంబరు 2న నావికాదళంలో ప్రవేశించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నౌకలోని సిబ్బందితో కలిసి 2025 దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

- దేశంలో ప్రస్తుతం ₹90,000 కోట్ల వ్యయంతో 51 భారీ నౌకలు నిర్మాణంలో ఉన్నాయి.
- దేశీయ 100వ, 101వ యుద్ధ నౌకలు 'ఐఎన్ఎస్ ఉదయగిరి', 'ఐఎన్ఎస్ హిమగిరి' నావికాదళంలో చేరాయి.
- దేశీయ నౌకా నిర్మాణ సంస్థలు 2014 నుంచి ఇప్పటిదాకా మొత్తం 40 యుద్ధనౌకలు, జలాంతర్గాములను నావికా దళానికి అందజేశాయి. ముఖ్యంగా గడచిన ఏడాదిలో ప్రతి 40 రోజులకు ఒకటి వంతున కొత్త నౌక సముద్ర ప్రవేశం చేస్తూ వచ్చింది.




- రక్షణ రంగ బడ్జెట్లో నావికాదళం వాటా 15 నుంచి 21 శాతానికి పెరిగింది.
- ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఐఎన్ఎస్ అంజదీప్' యుద్ధనౌక నావికాదళంలో చేరింది.
- భారత నావికాదళంలోకి 2025లో ఫ్రిగేట్లు హిమగిరి (ఎఫ్34), ఉదయగిరి (ఎఫ్35) చేరాయి. రెండు అత్యాధునిక సముద్ర ఉపరితల యుద్ధనౌకలు ఏకకాలంలో జల ప్రవేశం చేయడం ఇదే తొలిసారి.

జలాలను రవాణా చేసింది. అలాగే 2017 తీవ్ర వరద ముప్పు పాలైన శ్రీలంకకు ఆపన్న హస్తం అందించిన తొలి దేశం భారత్. ఇండోనేషియాను 2018లో సునామీ ముంచెత్తగా అక్కడి ప్రజలతో భుజం కలిపి రక్షణ-సహాయ చర్యల్లో భారత్ తోడునీడగా నిలిచింది. అలాగే మయన్మార్లో భూకంపం విధ్వంసం, 2019నాటి మొజాంబిక్ సంక్షోభం, మడగాస్కర్లో 2020నాటి సంక్షోభం తదితర సందర్భాల్లోనూ భారత్ సేవాభావంతో చేయూతనిచ్చింది. కోవిడ్ మహమ్మారి సమయంలోనూ 'సముద్ర సేతు' కార్యక్రమం ద్వారా అనేక మందిని సముద్ర మార్గంలో సురక్షితంగా మాతృభూమికి చేర్చింది. ఈ విధంగా భారత సముద్ర శక్తి వ్యూహాత్మకం, సమర్థం

## శక్తిమంతమైన కార్యక్రమం

# సముద్ర శక్తిని బలోపేతం చేసే కార్యక్రమాలు

### లోథాల్ మ్యూజియం



**సముద్ర వారసత్వంపై లోతైన అవలోకనం**

గుజరాత్ రాష్ట్రంలోని లోథాల్లో దేశ సముద్ర వారసత్వ ప్రతిష్ఠ పునరుద్ధరణ దిశగా మ్యూజియం నిర్మాణంపై నెదర్లాండ్స్తో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇది 4,500 ఏళ్ల ప్రాచీన భారత సముద్ర వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే చారిత్రక ఒప్పందం. ఈ ప్రదర్శన శాల నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర మ్యూజియంగా పరిగణనలోకి వస్తుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. భారత ప్రాచీన సముద్ర సంప్రదాయాలను ఇది ప్రపంచానికి ప్రస్ఫుటం చేస్తుంది. అంతేకాకుండా పర్యాటక, పరిశోధన, విద్యా, నైపుణ్యాభివృద్ధి రంగాల కూడలిగా రూపొందుతుంది.


### సముద్ర విశ్వవిద్యాలయం

చెన్నై ప్రధాన కేంద్రంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హోదాలో భారత సముద్ర విశ్వవిద్యాలయం (ఐఎంయూ) ఏర్పాటైంది. దీనికింద చెన్నై, కోల్కతా, విశాఖపట్నం, కొచ్చి, ముంబయి, నవీ ముంబయిలలో 6 సంస్థలు పనిచేస్తుండగా, 17 అనుబంధ సంస్థలు కూడా ఉన్నాయి. 'ఐఎంయూ' పరిధిలోని ఈ 6 సంస్థలలో 2025 ఏప్రిల్ 8న కేంద్ర రేవులు-నౌకా వాణిజ్యం-జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ₹67.77 కోట్ల విలువైన 26 ప్రాజెక్టులను ప్రారంభించారు.

### సాగర్ సమ్మాన్ పురస్కారం

సముద్ర రంగంలో విశిష్ట కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం 'సాగర్ సమ్మాన్' పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. జాతీయ సముద్ర దినోత్సవం సందర్భంగా ఏటా ఏప్రిల్ 5న ప్రదానం చేసే ఈ అవార్డుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. సముద్ర రంగ విధానంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం "సాగర్ మే సమ్మాన్" పేరిట ఓ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. భవిష్యత్తులో లింగ సమాన సముద్ర కార్మిక శక్తిని సృష్టించడమే దీని లక్ష్యం.

> **ప్రపంచ వాణిజ్యంలో భారత్ నిర్మించిన నౌకలు ఒకనాడు కీలక భాగంగా ఉండేవి. ఆ తర్వాత మనం నౌకల విచ్ఛిన్న (షిప్ బ్రేకింగ్) రంగంలోనూ ప్రవేశించాం. ఈ నేపథ్యంలో నౌకా నిర్మాణ రంగంలో తిరిగి వేగంగా ఉన్నత స్థానం ఆక్రమించేందుకు భారత్ ముమ్మర కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పుడు భారీ నౌకలకు మౌలిక సదుపాయ ఆస్తి హోదా ప్రకటించాం.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



మాత్రమేగాక మానవతా ప్రయోజనాల పరిరక్షణలోనూ తన కీలక స్థానాన్ని రుజువు చేసుకుంది.

**రేవులను సౌభాగ్య ద్వారాలుగా మార్చే విధాన మార్పులు**

దేశ సముద్ర రంగాన్ని మరింత శక్తిమంతం చేసే దిశగా ప్రభుత్వం విధానపరమైన మార్పులు చేపట్టింది. ఆ మేరకు నేడు భారీ నౌకలకు మౌలిక సదుపాయాల హోదా ప్రకటించింది. ఏదైనా రంగానికి మౌలిక సదుపాయాల సంపదగా గుర్తింపునిస్తే సత్ఫలితాలు లభించడం సహజం. తదనుగుణంగా ప్రత్యేకించి భారీ నౌకా నిర్మాణ సంస్థలకు బ్యాంకు రుణ లభ్యత పెరడమేగాక వడ్డీ రాయితీ కూడా లభిస్తోంది. దాంతోపాటు మౌలిక సదుపాయాల ఆర్థిక





## పర్యావరణహిత మార్గదర్శకాల్లో ముఖ్యాంశాలు

ప్రతి టన్ను సరకు రవాణా ప్రాతిపదికన కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యం.

| 2030 | 2047 |
|---|---|
| 30% | 70% |

పునరుత్పాదక విద్యుత్ వాటా 100 శాతానికి పైగా పెంచే లక్ష్యం.


| 2030 | 2047 |
|---|---|
| 60% | 90% |




- న్యూ మంగళూరు రేవు 2025 నాటికి 100 శాతం సౌరశక్తి వినియోగ సామర్థ్యం సాధించి, పునరుత్పాదక విద్యుత్ వాడకంలో కొత్త ప్రమాణం సృష్టించింది.
- పర్యావరణ నాణ్యత మెరుగు దిశగా ఈ రేవు పరిధిలో వనీకరణ లక్ష్యం 2030 నాటికి 20 శాతం కాగా, 2047కల్లా దీన్ని 33 శాతానికి పెంచాలని నిర్ణయం.
- వ్యర్థజలాల 100 శాతం పునరుపయోగం ద్వారా అన్ని రేవులలో 2030 నాటికి మంచినీటి వాడకం 20 శాతానికి పైగా తగ్గింపు.

## పర్యాటకం

**సముద్ర ప్రయాణికుల సంఖ్య పెరుగుదల 480 శాతం**





**నదీ ప్రయాణానికి నిర్దేశించిన జాతీయ జలమార్గాల సంఖ్య**




**లైట్ హౌస్ సందర్శకుల సంఖ్య**

*పెరుగుదల 330 శాతం*




**ప్రపంచంలోనే అతి పొడవైన నదీయాన నౌక 'గంగా విలాస్' వారణాసి నుంచి దిబ్రూగఢ్ వరకూ ఇండో-బంగ్లాదేశ్ అధికారిక మార్గం ద్వారా 3,200 కిలోమీటర్లు ప్రయాణించి 2023లో తన తొలి నదీయానాన్ని పూర్తి చేసింది.**

సహాయ సంబంధిత ప్రయోజనాలన్నిటినీ ఈ సంస్థలు పొందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మకత వల్ల భారత నౌకా వాణిజ్య కంపెనీలపై ఆర్థిక భారం తగ్గి, అవి అంతర్జాతీయ పోటీతత్వంతో ముందడుగు వేస్తున్నాయి. ఇక దేశాన్ని ప్రపంచ ప్రధాన సముద్ర శక్తిగా రూపొందించడానికీ ప్రభుత్వం మరో మూడు ప్రధాన పథకాల అమలుకు సిద్ధమవుతోంది. వీటికింద నౌకా నిర్మాణ రంగానికి ఆర్థిక సహాయ లభ్యత సహా ఆధునిక సాంకేతికత వినియోగంతో నౌకల రూపకల్పన-నాణ్యతను మెరుగుపరచే అవకాశం నిర్మాణ సంస్థల(షిప్ యార్డులు)కు లభిస్తుంది. ఈ మూడు పథకాల కింద ప్రభుత్వం ₹70,000 కోట్లకు పైగా వెచ్చించనుంది. నౌకా నిర్మాణం ఒక సాధారణ పరిశ్రమ కాదు... ఇది అన్ని పరిశ్రమలకూ తల్లి వంటిదని ప్రపంచమంతా గుర్తించింది. ఇది నౌకల నిర్మాణానికి మాత్రమే పరిమితం కాదు... తత్సంబంధ పరిశ్రమల విస్తరణకూ దోహదం చేస్తుంది. ఉక్కు, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, పెయింట్లు, ఐటీ వ్యవస్థల వంటి అనేకం రంగాలు ఈ పరిశ్రమ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి. ఇది



## చట్ట సంస్కరణలు

### సముద్ర రంగ వృద్ధికి వేగం

*భారత సముద్ర, అంతర్గత జలమార్గ రవాణా రంగాల ఆధునికీకరణ దిశగా ప్రభుత్వ అనేక సమగ్ర, చట్ట సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ మేరకు 2025లో పార్లమెంటు ఆమోదించిన వివిధ చట్టాలు, కొత్త బిల్లుల దన్నుతో ఈ రంగం పటిష్ఠంగా నిలదొక్కుకుంది...*

> ఇది ఛత్రపతి శివాజీ మహారాజ్ ఏలిన గడ్డ. సముద్ర భద్రతకు ఆయన పునాది వేయడమేగాక అరేబియా సముద్రం పరిధిలోని వాణిజ్య మార్గాల్లో భారత్ సామర్థ్యాన్ని ప్రస్ఫుటం చేశారు. ఆయన దార్శనికత ఫలితంగా సముద్రాలు మనకు సరిహద్దులుగా మాత్రమేగాక అవకాశాలకు ద్వారాలుగా రూపొందాయి. అదే దృక్కోణంతో భారత్ నేడు ముందడుగు వేస్తోంది.
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**చట్టాలు**

- **జాతీయ జలమార్గాల చట్టం-2016**
- **అడ్మిరాలిటీ (అధికార పరిధి-సముద్ర క్లెయిమ్ల పరిష్కార) చట్టం-2017**
- **నౌకల రీసైక్లింగ్ చట్టం-2019**
- **ప్రధాన రేవుల ప్రాధికార సంస్థ చట్టం-2021**
- **అంతర్గత నౌకల చట్టం-2021**
- **సముద్ర యాన ఉపకరణాల చట్టం-2021**

**పార్లమెంటు 2025లో ఆమోదించిన 5 కొత్త బిల్లులు...**

- తీర షిప్పింగ్ బిల్లు-2025
- సముద్ర మార్గంలో సరకు రవాణా బిల్లు-2025
- బిల్స్ ఆఫ్ లాడింగ్ బిల్లు-2025
- మర్చంట్ షిప్పింగ్ బిల్లు-2025
- భారత పోర్టుల బిల్లు-2025

**ఈ రంగంలో వాణిజ్య సౌలభ్యం కల్పించే దిశగా దాదాపు 50 రకాల నియమ-నిబంధనలు, విధానాలు, మార్గదర్శకాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చింది.**

సూక్ష్మ-చిన్న పరిశ్రమలకూ లబ్ధి చేకూరుస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. నౌకా నిర్మాణ రంగంలో పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. నౌకా నిర్మాణ ప్రాంగణాలు సృష్టించిన ప్రతి ఉద్యోగం సరఫరా వ్యవస్థలో 6 నుంచి 7 కొత్త ఉద్యోగాల సృష్టికి బాట వేస్తుంది. అంటే- నౌకా నిర్మాణ పరిశ్రమ సృష్టించే ప్రతి 100 ఉద్యోగాలకు సంబంధిత ఇతర రంగాల్లో 600కు పైగా ఉద్యోగాలు లభిస్తాయి. కాబట్టే, ఈ రంగం గణనీయ బహుగుణ ప్రభావం చూపగలదు.

దేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి వికసిత భారత్గా రూపొందాలంటే స్వయంసమృద్ధం కావడం మినహా మార్గాంతరం లేదు. అందుకే, 140 కోట్ల మంది పౌరులు చిప్స్ లేదా షిప్స్- ఏదైనా మేం భారత్లోనే తయారు చేస్తామంటూ ఓ బృహత్సంకల్పం పూనారు. ఈ దృక్కోణంతో భావితరం సముద్ర రంగ సంస్కరణలను భారత్ ఇప్పటికే అమలు చేస్తోంది. అంటే- దేశంలోని ప్రతి ప్రధాన ఓడ రేవు వివిధ పత్రాలు-విధానాల చిక్కుముడుల నుంచి విముక్తమవుతోంది.

## భారత్ ర్యాంకు

# రేవులు--- రవాణా రంగాల్లో మెరుగుపడిన భారత్ ర్యాంకు

*దేశవ్యాప్తంగా కొన్నేళ్ల నుంచీ రేవుల మౌలిక సదుపాయాలు, డిజిటల్ సౌకర్యాలు సహా నిర్వహణ సామర్థ్యం మెరుగుదల ఫలితంగా అంతర్జాతీయ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతమైంది. ప్రపంచ బ్యాంక్ ప్రకటించిన కంటైనర్ పోర్టుల, లాజిస్టిక్స్ రంగ పనితీరు సూచీలలో భారత్ రేవుల ర్యాంకు మెరుగుపడటం ఈ పరిణామాన్ని ధ్రువీకరిస్తోంది.*



**Ports**

- ప్రపంచ బ్యాంకు కంటైనర్ పోర్ట్ పనితీరు సూచీ (సీపీపీఐ) ప్రకారం... 2023-24లో తొలిసారి రెండు భారత రేవులు ప్రపంచంలోని 30 అగ్రశ్రేణి రేవుల జాబితాలో చోటు సంపాదించాయి.
- ప్రపంచ బ్యాంకు రవాణా పనితీరు సూచీ (ఎల్పీఐ) అంతర్జాతీయ షిప్మెంట్ విభాగంలో భారత్ ర్యాంకు 2013-14 నాటి 44వ స్థానం నుంచి 2024-25లో ఏకంగా 22వ స్థానానికి దూసుకెళ్లింది.

> **దేశ సముద్ర రంగాన్ని సమున్నత స్థాయికి చేర్చడంలో ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించింది. గడచిన దశాబ్దంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం కింద వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ భాగస్వామ్యంతో మన రేవులు ప్రపంచ ప్రమాణాలను అందుకోవడమేగాక భవిష్యత్ సంసిద్ధంగా రూపొందాయి.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



'ఒకే దేశం-ఒకే పత్రం', 'ఒకే దేశం-ఒకే రేవు' పద్ధతులు వాణిజ్య సౌలభ్యాన్ని మరింత సరళం చేస్తున్నాయి. ఇదే లక్ష్యంతో బ్రిటిష్ హయాం నాటి కాలం చెల్లిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మార్చేసింది. ఇందులో భాగంగా సముద్ర రంగాన్ని సంస్కరిస్తూ- 5 కొత్త చట్టాలను కొత్త రూపంలో ప్రవేశపెట్టడంతో షిప్పింగ్ సహా రేవుల పరిపాలనలో కీలక మార్పులు వస్తున్నాయి. శతాబ్దాల నుంచీ భారీ నౌకల నిర్మాణంలో భారత్ నైపుణ్యాన్ని ఈ పరిణామం నిస్సందేహంగా చాటిచెబుతుంది. దేశం విస్మరించిన సముద్ర రంగ మహిమను పునరుద్ధరించడంలో ఈ సంస్కరణలు ఎంతగానో తోడ్పడతాయి. గత దశాబ్దంలో 40కిపైగా నౌకలు, జలాంతర్గాములు భారత నావికా దళంలో ప్రవేశించాయి. వీటిలో ఏవో కొన్ని మినహా మిగిలినవన్నీ భారత్లో రూపొందినవే. చివరకు భారీ 'ఐఎన్ఎస్ విక్రాంత్' విమాన వాహక యుద్ధనౌక కూడా భారత్లోనే నిర్మితమైంది. దీనికోసం వినియోగించిన అధిక నాణ్యతగల ఉక్కు కూడా భారత్లోనే తయారైంది. అంటే- విధానపరమైన మార్పుల ద్వారా దేశ సామర్థ్యం, నైపుణ్యాలకు రాజకీయ సంకల్పంతోపాటు బలమైన విశ్వాసాన్ని నేటి భారత్ నాయకత్వం జోడిస్తోంది. తద్వారా భారత తీరరేఖ దేశ సౌభాగ్య ద్వారంగా రూపొందుతోంది.

ఈ విధంగా సరికొత్త కార్యక్రమాలతో భారత్ ప్రపంచ ప్రధాన సముద్ర శక్తులలో ఒకటిగా ఎదుగుతోంది. ప్రస్తుత 21వ శతాబ్దపు అగ్ర ప్రాథమ్యాల్లో భారత సైనిక సామర్థ్యాలను పెంపొందించడం కూడా ఒకటి. తదనుగుణంగా అదీ.. ఇదీ అని లేకుండా భూమి, ఆకాశం, సముద్రం లేదా విశాల అంతరిక్షం సహా ప్రతి రంగంలోనూ భారత్ తన ప్రయోజనాలను పరిరక్షించుకుంటోంది. ఈ లక్ష్య సాధన



సముద్ర రంగంలో భారత్ 2047 నాటికి ₹8 ట్రిలియన్ల పెట్టుబడులు రాబట్టడంతో పాటు 1.5 కోట్ల ఉద్యోగాల సృష్టితో ప్రపంచ అగ్రగామిగా అవతరించనుంది. మన 'సముద్ర రంగ అమృత కాల ప్రణాళిక' సౌభాగ్యం, స్థిరత్వం, సముద్ర వారసత్వ ప్రతిష్ఠలపై ఆధారపడి ఉంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రబోధిత 'వికసిత భారత్ 2047' దార్శనికతతో పూర్తిగా అనుసంధానితమైంది.

*సర్బానంద సోనోవాల్,*

*కేంద్ర రేవులు-నౌకా వాణిజ్యం-జల మార్గాల శాఖ మంత్రి*



దిశగా సంస్కరణలు నిరంతరం అమలవుతున్నాయి. దేశంలో మునుపు సుదీర్ఘ కాలం సరిహద్దు-తీరప్రాంత అనుసంధాన సంబంధిత మౌలిక సదుపాయాల కల్పన నిర్లక్ష్యానికి గురైంది. ఈ దుస్థితిని చక్కదిద్దుతూ గత పదేళ్లలో దేశం అద్భుత ప్రగతి సాధించింది. ఈ దశాబ్ద కాలంలోనే సుదూర దీవులపైనా భారత్ దృష్టి నిలిపి, ఆవాసాల్లేని ఆ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. అంతేగాక ఈ దీవులకు కొత్త పేర్లతో సరికొత్త గుర్తింపునిస్తోంది. హిందూ మహా సముద్రంలో జలాతలంపై దిబ్బలకూ పేర్లు పెడుతోంది. ఒక అంతర్జాతీయ సంస్థ భారత్ ప్రాయోజిత కార్యక్రమం కింద 2024లో ఇలాంటి 5 ప్రదేశాలకు కొత్త పేర్లు పెట్టింది. ఈ మేరకు "అశోక సీమౌంట్, హర్షవర్ధన్ సీమౌంట్, రాజరాజ చోళ సీమౌంట్, కల్పతరు రిడ్జ్, చంద్రగుప్త రిడ్జ్" వంటివి భారత ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్నాయి.

జాతీయ సముద్ర రంగం సమున్నత శిఖరాలకు చేరడంలో ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించింది. గడచిన 10-11 ఏళ్లలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం కింద వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ భాగస్వామ్యం మన రేవులను ప్రపంచ ప్రమాణాలకు చేరువ చేయడమేగాక భవిష్యత్ సంసిద్ధం చేసింది. ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో ఆవిష్కరణలు, సామర్థ్యం ఇతోధికంగా పెరిగాయి.

భారత్కు సుదీర్ఘ తీర రేఖ, వ్యూహాత్మక అంతర్జాయ వాణిజ్య మార్గాలు, ప్రపంచ స్థాయి రేవులు సహా నీలి ఆర్థిక వ్యవస్థ వృద్ధికి విస్తృత ఆశావహ దృక్కోణం ఉన్నాయని నిస్సందేహంగా రుజువైంది. ఈ నేపథ్యంలో భారత్ నేడు మౌలిక సదుపాయాల కల్పన, ఆవిష్కరణలతోపాటు విస్పష్ట దార్శనికతతో ముందడుగు వేస్తోంది. ఇటువంటి ఆధునిక వ్యవస్థ నుంచి ఈ రంగానికి నవ్యోత్తేజం లభిస్తుండటంతో భారత సముద్ర రంగ సామర్థ్య పునరుద్ధరణ ప్రస్థానంలో ప్రపంచం కూడా భాగస్వామిగా మారుతోంది.●







# జల్ జీవన్ మిషన్ 2.0

## మూడు ప్రధాన అనుసంధాన ప్రాజెక్టులకు ఆమోదం

*ప్రజా సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనంగా కేంద్ర మంత్రివర్గం జల్ జీవన్ మిషన్ 2.0కు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం గ్రామీణ కుటుంబాలకు నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా నీటి నిర్వహణను కూడా మెరుగుపరుస్తుంది. కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయంతో పాటు పశ్చిమ బెంగాల్-జార్ఖండ్ మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టు, జేవర్-ఢిల్లీ ఎన్సీఆర్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్, ఉజ్జయిని-ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే నాలుగు లేన్ల ప్రాజెక్టు వంటి మూడు ప్రధాన అనుసంధాన ప్రాజెక్టులు సహా మరికొన్ని ముఖ్య ప్రతిపాదనలకు కూడా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ఫలితంగా ఈ ప్రాంతాల్లో ఉపాధి, పర్యాటకం, పరిశ్రమలకు ప్రోత్సాహం లభించనుంది...*

**నిర్ణయం: జల్ జీవన్ మిషన్‌ను డిసెంబర్ 2028 వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపును పెంచుతూ దీన్ని జేజేఎం 2.0గా పునర్వ్యవస్థీకరించనున్నారు.**

**ప్రభావం:** పథకం మొత్తం వ్యయాన్ని రూ. 8.69 లక్షల కోట్లకు పెంచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్ర వాటా మొత్తం రూ. 3.59 లక్షల కోట్లు. 2019-20లో ఆమోదించిన కేంద్ర వాటా రూ. 2.08 లక్షల కోట్ల నుండి ఈ మొత్తం పెరిగింది, అంటే అదనంగా రూ. 1.51 లక్షల కోట్లు కేంద్ర వాటాగా పెంచారు.

- మిషన్‌ను కేవలం మౌలిక సదుపాయాలపై కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంపై కూడా దృష్టి సారించేలా పునర్వ్యవస్థీకరించనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన తాగునీటి సరఫరా జరిగేలా తాగునీటి నిర్వహణ, సంస్థాగత వ్యవస్థలు బలోపేతం అవుతాయి.
- నీటి ప్రారంభ స్థలం నుండి ఇంటిలోని నల్లా వరకు తాగునీటి సరఫరా వ్యవస్థను దేశవ్యాప్తంగా డిజిటలీకరణ చేయడానికి 'సుజలం భారత్' అనే ఏకరీతి జాతీయ డిజిటల్ ఫ్రేమ్‌వర్క్ అమలు చేయనున్నారు.
- జేజేఎం 2.0 కింద డిసెంబర్ 2028 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న 19.36 కోట్ల గ్రామీణ కుటుంబాలకు పైపు నీటి కనెక్షన్లు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**నిర్ణయం: మధ్యప్రదేశ్ నుంచి వెళ్తున్న జాతీయ రహదారి ఢిల్లీ–ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్‌హెచ్-752డీ)లో భాగమైన బద్నావర్-పెట్లవాడ్-థాండ్ల-తిమర్వాణి సెక్షన్‌ను 4 లేన్లుగా అభివృద్ధి చేయడానికి రూ. 3,839.42 కోట్ల వ్యయంతో హైబ్రిడ్ అన్యుటీ విధానంలో నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** ఆమోదించబడిన కారిడార్ ఉజ్జయిని నుంచి ఢిల్లీ–ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేలోని తిమర్వాణి ఇంటర్‌చేంజ్‌ను అనుసంధానిస్తుంది. ఈ ప్రతిపాదిత నాలుగు లేన్ల కారిడార్ ప్రధాన ఉద్దేశ్యం ప్రయాణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సుమారు ఒక గంట ప్రయాణ సమయాన్ని తగ్గించడం. ఈ ప్రాజెక్టు వేగవంతమైన అనుసంధానాన్ని అందిస్తుంది. భద్రతను మెరుగుపరచేలా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా రూపకల్పన చేశారు. ఇది ట్రాఫిక్ రద్దీ, నిర్వహణ వ్యయాలను కూడా తగ్గిస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ మధ్యప్రదేశ్‌లోని థార్, ఝాబువా జిల్లాల సమగ్ర ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

**నిర్ణయం: జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి కొత్త రహదారి నిర్మాణానికి సవరించిన వ్యయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం.**

**ప్రభావం:** ఉత్తరప్రదేశ్, హర్యానాలో ఢిల్లీ-ఫరీదాబాద్-బల్లభ్‌గఢ్-సోహ్నా అనుసంధాన రహదారి (ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే) నుంచి జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు కొత్త రహదారి నిర్మాణానికి రూ. 3,630.77 కోట్ల సవరించిన వ్యయానికి హైబ్రిడ్ అన్యుటీ విధానంలో ఆమోదం లభించింది. ఈ 31.42 కిలోమీటర్ల కారిడార్ దక్షిణ ఢిల్లీ, ఫరీదాబాద్, గురుగ్రామ్ నుంచి జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నేరుగా, వేగవంతమైన అనుసంధానతను అందిస్తుంది. జాతీయ రాజధాని ప్రాంతంలో ఆర్థిక వృద్ధి, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ కారిడార్ తూర్పు పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే, యమునా ఎక్స్‌ప్రెస్‌వే, ప్రత్యేక సరుకు రవాణా కారిడార్‌లను అనుసంధానిస్తుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల విప్లవాత్మక మార్పులు, ప్రాంతీయ అనుసంధానం, జాతీయ స్థాయి కార్యాచరణ సామర్థ్యానికి ఈ కారిడార్ ఒక ముఖ్య సాధనంగా ఉంటుంది.



కేంద్ర మంత్రివర్గ నిర్ణయాల పత్రికా సమావేశాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

**నిర్ణయం: పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని ఐదు జిల్లాలను కలిపేలా రెండు మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం.**


**ప్రభావం:** ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 4,474 కోట్లు. ఇవి 2030-31 నాటికి పూర్తికానున్నాయి. సైంథియా-పాకూర్ నాల్గవ లైన్, సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ నాల్గవ లైన్ ఈ ప్రాజెక్టుల్లో భాగం. దీని ద్వారా భారతీయ రైల్వే ప్రస్తుత నెట్‌వర్క్ సుమారు 192 కిలోమీటర్ల మేర పెరగనుంది. రైల్వే లైన్ సామర్థ్యం పెరగడంతో ట్రాఫిక్ ప్రవాహం గణనీయంగా మెరుగుపడుతుంది. భారతీయ రైల్వే కార్యకలాపాల సామర్థ్యం, సేవల విశ్వసనీయత పెరుగుతుంది. ఈ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టు కార్యకలాపాలను సులభతరం చేసి రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది.

**నిర్ణయం: తమిళనాడులోని మదురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ఆధునీకరించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం.**

**ప్రభావం:** మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం ద్వారా ప్రాంతీయ అనుసంధానత మెరుగుపడుతుంది, వాణిజ్యం విస్తరిస్తుంది. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుంది. నగర చారిత్రక ప్రాముఖ్యతకు అనుగుణంగా అంతర్జాతీయ పర్యాటకులు, వ్యాపార కార్యకలాపాలను నిర్వహించే సామర్థ్యం పెరుగుతుంది.

**నిర్ణయం: భారతదేశంతో భూ సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడుల మార్గదర్శకాలలో మార్పులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం**

**ప్రభావం:** పీఎన్3 కింద అనుమతి అవసరమయ్యే కీలక రంగాల్లో పెట్టుబడుల కోసం ఒక నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయిస్తూ ఎఫ్‌డీఐ విధానంలో మార్పులను కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణలు అంకుర సంస్థలకు, డీప్ టెక్ రంగాలకు అంతర్జాతీయ నిధుల నుంచి మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచుతాయి. 60 రోజుల్లో వేగవంతమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా సంస్థలు భారత్‌లో తయారీ విస్తరణ కోసం భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతుంది. భూసరిహద్దు దేశాల నుండి పెట్టుబడులపై విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో విధాన మార్పులు ఎలక్ట్రానిక్ విడిభాగాలు, మూలధన వస్తువులు, సౌర విద్యుత్ సెల్స్ తయారీ రంగాలకు మద్దతు ఇస్తాయి. ●





మౌలిక వసతుల ప్రోత్సాహానికి రూ. 33,500 కోట్లు


# నూతన యుగానికి సాక్ష్యంగా నిలుస్తున్న ఢిల్లీ

*ఢిల్లీ భారత చారిత్రక ప్రయాణానికి ప్రతీకగా నిలిచిన నగరం. ఇప్పుడు ఈ నగరం ఒక కొత్త యుగాన్ని చూస్తోంది. ఇది నవ భారత ఆత్మవిశ్వాస యుగంగా చెప్పవచ్చు. ఈ ఆత్మవిశ్వాసమే దేశాన్ని భవిష్యత్తు అభివృద్ధి కోసం ముందుకు నడిపిస్తోంది. ఇందులో భాగంగా, మార్చి 8న ఢిల్లీలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ప్రతి సంకల్పాన్ని నెరవేర్చడానికి మనమందరం కలిసి పనిచేయాలని ప్రధాని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.*

వికసిత భారత వృద్ధిలో భారత అద్భుతమైన నగరం, దేశ రాజధాని.. ఢిల్లీ నగరం ముస్తాబవుతోంది. దేశ పురోగతికి ఈ ప్రాంతం ప్రతిబింబంగా మారుతోంది. గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆలోచనలతో జాతీయ రాజధానికి కొత్త గుర్తింపును అందించింది. నూతన భారత పార్లమెంట్ భవనం నుంచి భారత్ మండపం, యశోభూమి, కర్తవ్య పథ్, కర్తవ్య భవన్, నేషనల్ వార్ మెమోరియల్, మెట్రో వంటి ఎన్నో నిర్మాణాలు రాజధానికి కొత్తదనాన్ని తీసుకువచ్చాయి. ఈరోజు ఢిల్లీ కేవలం భారత దేశ రాజధాని మాత్రమే కాదు. అది భారత గుర్తింపుగా, దేశ స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తోంది. అందువల్ల ఢిల్లీ అభివృద్ధి కేవలం ఒక నగర అభివృద్ధి మాత్రమే కాదు.. అది దేశ మొత్తం ప్రతిష్ఠతో అనుసంధానమై ఉంది. ఢిల్లీ ఎంత ఆధునికంగా మారితే, ఎంత సౌకర్యవంతంగా మారితే, ఎంత మెరుగైన అనుసంధానాన్ని పొందితే, అంతగా భారత ఆత్మవిశ్వాసం ప్రపంచం ముందు ప్రతిఫలిస్తుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలో సుమారు రూ.33,500 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ

## వారసత్వ ప్రాంతాలు...

- దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులను గౌరవించేందుకు నేషనల్ వార్ మెమోరియల్ నిర్మించారు.
- కొత్త పార్లమెంట్ భవనం, కర్తవ్య పథ్, కర్తవ్య భవన్, సేవా తీర్థ్ అన్నీ 21వ శతాబ్దపు భారత కొత్త ఆలోచనను ప్రతిబింబిస్తున్నాయి.
- భారత్ మండపం, యశోభూమి వంటి ప్రదేశాలు భారత సంస్కృతి, భారత వాణిజ్యం, భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ప్రధాన వేదికలుగా మారాయి.
- ప్రధాన మంత్రి సంగ్రహాలయ, యుగే యుగీన్ భారత్ మ్యూజియం వంటి కొత్త మ్యూజియంలు కూడా ఢిల్లీ గుర్తింపును మరింత బలోపేతం చేస్తున్నాయి.



## మెట్రో ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సరోజినీ నగర్‌లోని జీపీఆర్ఏ టైప్-5 నివాసాలను సందర్శించి మహిళా లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.
- సుమారు 18,300 కోట్ల విలువైన ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపన చేశారు.
- ప్రధాని రెండు కొత్త ఢిల్లీ మెట్రో కారిడార్లను ప్రారంభించారు. వీటిలో సుమారు 12.3 కిలోమీటర్ల మజ్లిస్ పార్క్—మౌజ్‌పూర్ బాబర్‌పూర్ (పింక్ లైన్) కారిడార్, సుమారు 9.9 కిలోమీటర్ల దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ (మజెంటా లైన్) కారిడార్ ఉన్నాయి.
- కొత్త అనుసంధానత వల్ల బురారి, జగత్‌పూర్-వజీరాబాద్, ఖజూరి ఖాస్, భజన్‌పురా, యమునా విహార్, మధుబన్ చౌక్, హైదర్‌పూర్ బాద్లీ మోర్, భల్స్‌వా, మజ్లిస్ పార్క్ వంటి ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది.
- ఢిల్లీ మెట్రో ఫేజ్ 5ఏ కింద సుమారు 16.10 కిలోమీటర్ల పొడవున్న మూడు కొత్త కారిడార్లకు శంకుస్థాపన చేశారు.
- ఈ మూడు కారిడార్లు ఆర్కే ఆశ్రమ్ మార్గ్ నుంచి ఇంద్రప్రస్థ, ఏరోసిటీ నుంచి ఇందిరా గాంధీ విమానాశ్రయం టెర్మినల్-1, తుగ్లకాబాద్ నుంచి కాలింది కుంజ్ వరకు ఉంటాయి.
- ఈ కారిడార్లు జాతీయ రాజధానిలోని అనేక ప్రధాన ప్రాంతాలను నేరుగా కలుపుతాయి. ఇవి నోయిడా, దక్షిణ ఢిల్లీ, విమానాశ్రయం మధ్య ప్రయాణించే వారికి అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి.

*ప్రధాన మంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి*



## జీపీఆర్ఏ కింద ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

**జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామొడేషన్ (జీపీఆర్ఏ) పునరాభివృద్ధి పథకం కింద ₹15,200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపన నిర్వహించారు.**

- ఈ ప్రాజెక్టులు సరోజినీ నగర్, నేతాజీ నగర్, కస్తూర్బా నగర్, శ్రీనివాసపురి వంటి కీలక ప్రాంతాల్లో ఉన్నాయి.
- ప్రభుత్వం ఉద్యోగులు, పరిపాలనా కార్యాలయాల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను సృష్టిస్తూ జీపీఆర్ఏ కాలనీలను ఆధునీకరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.
- ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా పునరాభివృద్ధి జరిగేలా ఒక వినూత్న స్వయం సమర్థ ఆర్థిక నమూనా ద్వారా ఈ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నారు.
- పునరాభివృద్ధి పథకం కింద ప్రభుత్వ ఉద్యోగులకు 9,350కు పైగా ఆధునిక ఫ్లాట్లు అందిస్తారు.
- సుమారు 4.8 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలం కూడా ఏర్పాటు చేస్తారు. ఇది పరిపాలనా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది.

సమావేశంలో ప్రసంగించిన ప్రధాని ఢిల్లీలో వేగంగా విస్తరిస్తున్న అధునాతన సౌకర్యాలు, మౌలిక సదుపాయాల గురించి ప్రస్తావించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ, మీరట్ నగరాలు నమో భారత్ ఎక్స్‌ప్రెస్ హైస్పీడ్ రైలు ద్వారా అనుసంధానించిన విషయాన్ని పంచుకున్నారు. మెట్రో నాలుగో ఫేజ్ ప్రారంభంతో ఢిల్లీ మెట్రో నెట్‌వర్క్ 375 కిలోమీటర్లకు పైగా విస్తరించిందని తెలిపారు. కొత్త మెట్రో సెక్షన్ రాజధాని ప్రాంతానికి గొప్ప ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తూ దేశ రాజధాని ప్రాంత ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఢిల్లీ ప్రజలకు స్వచ్ఛమైన, సౌకర్యవంతమైన, అత్యాధునిక బస్సు సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అందించిన నాలుగు వేలకుపైగా ఎలక్ట్రిక్ బస్సులు ప్రస్తుతం ఢిల్లీ ప్రజలకు సేవలందిస్తున్నాయి. గత ఒక్క సంవత్సరంలోనే సుమారు 1,800 కొత్త బస్సులను ఢిల్లీలో ప్రవేశపెట్టారు.

**కోటా విమానాశ్రయానికి శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ**

# హడోటి ఆశయాలకు ఊతం

***స్పష్టమైన నిర్ణయాలు, దృఢ సంకల్పం.. అభివృద్ధి వేగాన్ని గణనీయంగా పెంచుతాయి. ఇది నేడు రాజస్థాన్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన భారత సంకల్పం ఇక్కడ కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంటోంది. ఈ దిశగా మార్చి 7న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోటా విమానాశ్రయానికి శంకుస్థాపన చేశారు. సుమారు 1,500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ అత్యాధునిక విమానాశ్రయం భవిష్యత్తులో మొత్తం ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.***

రాజస్థాన్‌లోని కోటా నగరం విద్యకే కాకుండా ప్రధాన శక్తి కేంద్రంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అణు, బొగ్గు, వాయు, నీరు వంటి పలు వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. కోటా కచోరి, డోరియా చీరలు, రాయి, ఇసుకరాయి కూడా ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందాయి. సమీపంలోని బుండీ ప్రాంతానికి చెందిన సువాసనభరిత బాస్మతి బియ్యం అంతర్జాతీయ మార్కెట్లలో ప్రసిద్ధి చెందింది. కష్టపడి పని చేయడం, తయారీ సామర్థ్యం, అవకాశాలతో పేరుగాంచిన ఈ మొత్తం ప్రాంతం ఇప్పుడు విమానాశ్రయం నిర్మాణంతో కొత్త గుర్తింపును పొందబోతోంది. ఇది కోటా, పరిసర ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

భవిష్యత్తులో కోటా, పరిసర ప్రాంతాల ప్రజలు విమాన ప్రయాణాల కోసం జైపూర్ లేదా జోధ్‌పూర్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే త్వరలో కోటాలోనే విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. కోటా విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2023లో జరిగిన కార్యక్రమంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, "కోటా విమానాశ్రయం కేవలం కలగానే మిగలదు, దాన్ని వాస్తవంగా చేస్తామని నేను చెప్పాను. నేడు ఆ మాట నిజమవుతున్న తరుణం వచ్చింది. కోటా విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నందుకు నాకు ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

కోటాకు అన్ని ప్రాంతాల నుంచి అద్భుతమైన అనుసంధాన మార్గాలు ఉన్నాయి. ఒకవైపు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కోటాలోని రెండు ప్రధాన రైల్వే స్టేషన్లు ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయబడుతుండగా, మరోవైపు కోటా, బుండీ గుండా వెళ్లే ఢిల్లీ–ముంబై ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం ప్రాంత అభివృద్ధికి కొత్త అవకాశాలను

*ప్రధాన మంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి*






### హడోటి: నమ్మకమైన కేంద్రం

హడోటి నగరం వ్యాపార, విశ్వాసానికి ఒక ప్రధాన కేంద్రం. శతాబ్దాలుగా దేశవిదేశాల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి శ్రీ మథురాధీశ్ జీ పీఠం, కేశవ్ రాయ్-పాటన్ తీర్థక్షేత్రం, ఖడీ గణేశ్ జీ మహారాజ్, గోదావరి బాలాజీ ధామ్ వంటి పుణ్యక్షేత్రాలను దర్శిస్తున్నారు. గరాడియా మహాదేవ్ నుంచి కనిపించే చంబల్ నది దృశ్యం మనోహరంగా ఉంటుంది. ముకుంద్రా హిల్స్, రామ్‌గఢ్ విష్‌ధారి వంటి వన్యప్రాణి అభయారణ్యాలు ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా నిలిపాయి. వైమానిక అనుసంధానం పెరగడంతో దేశం, విదేశాల నుంచి పర్యాటకులు ఇక్కడికి ఎక్కువగా రానున్నారు. దీనివల్ల యువత, వ్యాపారాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు నేరుగా లాభం కలుగుతుంది.

### అభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని లిఖించనున్న కోటా: లోక్‌సభ సభాపతి

కోటా విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభ స్పీకర్, కోటా పార్లమెంట్ సభ్యులు ఓం బిర్లా మాట్లాడుతూ, కోటా ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్వప్నం త్వరలో నిజం కానుందని అన్నారు. కోటా విమానాశ్రయ నిర్మాణం అనేక అడ్డంకులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో హడోటికి ఒక గొప్ప బహుమతి లభించిందన్నారు. కోటాలో పరిశ్రమలు స్థాపించాలనుకునే వ్యాపారవేత్తలను కలిసినప్పుడు విమానాశ్రయం లేకపోవడం పెద్ద అడ్డంకిగా నిలిచిందని చెప్పారు. 2027 నాటికి విమానాశ్రయం పూర్తి కాగానే కోటా అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల రాకతో ఐటీ రంగం కూడా కోటాలో అభివృద్ధి చెందుతుంది. పర్యాటక రంగంలో కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి.





**అనుసంధానత పెరిగినప్పుడు అభివృద్ధి అవకాశాలు కూడా వేగాన్ని సంతరించుకుంటాయి. గత 11 సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా నిర్మించిన కొత్త విమానాశ్రయాలు అభివృద్ధిని వేగవంతం చేశాయి. ఈ కొత్త విమానాశ్రయాలు విమాన ప్రయాణాన్ని సులభతరం చేశాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించాయి. యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించాయి. ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేశాయి.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

సృష్టిస్తోంది. మౌలిక సదుపాయాలు బలోపేతం కావడంతో ఢిల్లీ, వడోదరా, ముంబై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణం ఇప్పుడు కేవలం కొన్ని గంటల్లోనే సాధ్యమవుతోంది. మెరుగైన అనుసంధానతతో ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా మారనుంది.



ప్రధాన మంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

# మౌలిక సదుపాయాల శక్తితో బలపడిన భారత్

***దేశ ఆర్థిక వ్యవస్థలో దక్షిణ భారత్ ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంది. అందుకే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను నిరంతరం పెంచుతోంది. ఈ నేపథ్యంలో మార్చి 11న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళం, తమిళనాడులో సుమారు రూ.16,450 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన, జాతికి అంకితం చేశారు.***

కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల ఖర్చు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 12 లక్షల కోట్లను కేటాయించింది. ఇది దేశ పెట్టుబడులను పెంచడంలో, దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో దేశ బలమైన కట్టుబాటును తెలియజేస్తోంది. ఈ దిశలోనే మార్చి 11న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళంలోని ఎర్నాకులంలో రూ. 10,800 కోట్ల విలువైన, తమిళనాడులోని తిరుచిరాపల్లిలో రూ. 25,650 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల్లో జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేలు, గ్రామీణ రహదారులు, స్వచ్ఛ శక్తి, గ్యాస్ పంపిణీ నెట్‌వర్కులు, చమురు శుద్ధి కేంద్రాలకు సంబంధించిన కార్యక్రమాలను కలిగి ఉన్నాయి.

తమిళనాడులో భారత్ పెట్రోలియం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నీలగిరి, ఈరోడ్ జిల్లాల్లో సుమారు 9 లక్షల గృహాలకు, అనేక వాణిజ్య సంస్థలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అందుబాటులోకి రానుంది.


> **సౌర విద్యుత్ ఉత్పత్తి రంగంలో పురోగతిని సాధించాలనే లక్ష్యంతో కేరళంలోని పశ్చిమ కల్లాడలో 50 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. విస్తారమైన జల వనరులు ఉన్న కేరళంకు తెలియాడే సోలార్ విద్యుత్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయి.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



ప్రధాన మంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

### కేరళలో చేపట్టిన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

- బీపీసీఎల్ కొచ్చి రిఫైనరీలో సంవత్సరానికి 400 కిలోటన్నుల సామర్థ్యంతో పాలీప్రొపిలీన్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.
- జాతీయ రహదారి ప్రాజెక్టుల ప్రారంభం, ఇందులో ఎన్‌హెచ్-66లో తలపాడి-చెంగల సెక్షన్‌ను ఆరు లేన్లుగా విస్తరించడం, వేంగలం నుంచి రామనాట్టుకర వరకు కోజికోడ్ బైపాస్‌ను ఆరు లేన్లుగా అభివృద్ధి చేయడం ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల వ్యయం రూ. 24,790 కోట్లు.
- పీఎంజీఎస్‌వై కింద నిర్మించిన 23 గ్రామీణ రహదారులను ప్రారంభించారు.
- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన షొరనూర్ జంక్షన్, కుట్టిప్పురం, చంగనాస్సేరి రైల్వే స్టేషన్లను ప్రారంభించారు.
- షోరనూర్-నిలంబూర్ రోడ్ రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టును దేశానికి అంకితం చేశారు.
- కేరళలోని కొల్లం జిల్లాలో వెస్ట్ కల్లాడలో 50 మెగావాట్ల తేలియాడే సౌర పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.



### తమిళనాడులో ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన

- నీలగిరి, ఈరోడ్ ప్రాంతాల్లో రూ. 3,680 కోట్లకు పైగా వ్యయంతో భారత్ పెట్రోలియం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌కు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 8.8 లక్షలకు పైగా గృహాలకు పైప్డ్ నాచురల్ గ్యాస్ కనెక్షన్లు అందిస్తారు. 201కు పైగా సీఎన్‌జీ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు.
- చెన్నైలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లూబ్ బ్లెండింగ్ ప్లాంట్‌ను దేశానికి అంకితం చేశారు. ఇది సంవత్సరానికి 672 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 1,490 కోట్ల పెట్టుబడి పెట్టారు.
- ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద తమిళనాడులో మొత్తం 370 కిలోమీటర్ల పొడవున్న 89 గ్రామీణ రహదారులను ప్రారంభించారు.
- ఎన్‌హెచ్-81లో గంగైకొండ చోళపురం సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ బైపాస్‌కు శంకుస్థాపన చేశారు.

ఈ ప్రాజెక్టులు శక్తి లభ్యత, అందుబాటును మెరుగుపరచడంతో పాటు తమిళనాడు యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా తెలిపారు. కేవలం ఎనిమిదేళ్ల వ్యవధిలోనే ఈ ప్రాజెక్టు వల్ల కలిగే పర్యావరణ అనుకూల ప్రభావం 4 కోట్ల మొక్కలను నాటిన దానితో సమానమని ప్రధాని పేర్కొన్నారు.

కొబ్బరి తోటలు, వరి పొలాలు కేరళం సౌభాగ్యాన్ని మరింత పెంచుతున్నాయి. ఈ అభివృద్ధి దిశలో భాగంగా, కేరళంలో రూ. 10,800 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేపట్టారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజా సభను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రానికి అధికారికంగా “కేరళం” అనే పేరును గుర్తించడం స్థానిక ప్రజల భావోద్వేగాలకు గౌరవ సూచకమని ఆయన తెలిపారు. ఇది మలయాళ భాష, సంస్కృతికి ఉన్న గొప్ప వారసత్వానికి గౌరవ సూచకంగా కూడా నిలుస్తుందని చెప్పారు. నేడు దేశం, ప్రపంచం ఈ రాష్ట్రాన్ని “కేరళం” అనే పేరుతోనే గుర్తిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

ప్రస్తుతం భారతదేశంలో మౌలిక సదుపాయాలపై జరుగుతున్న పెట్టుబడులను ప్రపంచం ప్రశంసిస్తోంది. కేరళం, తమిళనాడులో మౌలిక సదుపాయాల పెట్టుబడుల గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రతి రూపాయి పెట్టుబడి కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టులన్నింటి ద్వారా యువతకు వేలాది సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ●




# 'బడ్జెట్'

## ప్రజా ఆకాంక్షలను సాకారం చేసే దిశగా...

***బడ్జెట్ వెబినార్‌లు దేశ పౌరులకు బడ్జెట్ ప్రయోజనాలు పూర్తిగా చేరేలా చేయడంలో, బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి పైసా వీలైనంత త్వరగా లక్ష్యిత ప్రయోజనాల కోసం వినియోగించబడేలా నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చి 6వ తేదీన 'వ్యవసాయం, గ్రామీణ రూపాంతరం' అనే అంశంపై మూడవ బడ్జెట్ వెబినార్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం మార్చి 9న 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్- ప్రజల ఆశయాల సాధన' అనే అంశంపై నాల్గవ వెబినార్‌ను ఉద్దేశించి మాట్లాడారు.***

భారత్ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయం ఒక వ్యూహాత్మక రంగంగా నిలుస్తోంది. ఈ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేస్తోంది. వ్యవసాయం, గ్రామీణ రూపాంతరం అంశంపై జరిగిన బడ్జెట్ అనంతర వెబినార్ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు వంటి విభిన్న రంగాల్లో దేశం ప్రస్తుతం రికార్డు స్థాయి ఉత్పత్తిని సాధిస్తున్నదని పేర్కొన్నారు. అయితే 21వ శతాబ్దపు రెండో త్రైమాసికం ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపడం కూడా అంతే అవసరమని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ లక్ష్యాన్ని సాధించేందుకు పలు కొత్త కార్యక్రమాలు ప్రవేశపెట్టారు.విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలు, సంస్కృతి వంటి ప్రాథమిక

### వ్యవసాయం, గ్రామీణ రూపాంతరం" వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగం ముఖ్యాంశాలు

- ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ వ్యవసాయం, గ్రామీణ రూపాంతరీకరణ కోసం కొత్త దిశను అందించింది.
- ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు రైతులకు నష్టాలను తగ్గించి వారికి మౌలిక ఆర్థిక భద్రతను కల్పించాయి.
- రైతులను లాభదాయకమైన వ్యవసాయాన్ని చేసేలా ప్రోత్సహించడం ద్వారా ఈ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మార్చనుంది.
- ఎగుమతులకు అనుకూల ఉత్పత్తి పెరగడం వల్ల ప్రాసెసింగ్, విలువ ఆధారిత కార్యకలాపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.
- మత్స్య రంగం గ్రామీణ సమృద్ధికి, ఎగుమతి వృద్ధికి కీలక రంగంగా, అధిక విలువ కలిగిన రంగంగా ఎదగగలదు.
- 'అగ్రి స్టాక్' ద్వారా వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.
- సాంకేతికత ఫలితాలను ఇవ్వాలంటే వ్యవస్థలు దాన్ని స్వీకరించాలి. సంస్థలు దాన్ని సమన్వయం చేయాలి. వ్యాపారవేత్తలు దానిపై కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి.
- దేశవ్యాప్తంగా నిల్వ సదుపాయాల కోసం భారీ స్థాయిలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. లక్షల సంఖ్యలో గోదాములు నిర్మిస్తున్నారు.

‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్: ప్రజల ఆశయాల సాధన’


## వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

- నేడు భారత్ సమగ్ర ఆరోగ్య సంరక్షణపై, అదేవిధంగా నివారణ చర్యలపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతోంది.
- గత కొన్ని సంవత్సరాల్లో దేశ ఆరోగ్య మౌలిక సదుపాయాలు బలోపేతం అయ్యాయి. ఆరోగ్య సేవలు ప్రతి గ్రామానికి విస్తరించాయి.
- ఆయుష్మాన్ భారత్ పథకం, ‘ఆరోగ్య మందిరాలు’ (హెల్త్ సెంటర్లు) వంటి కార్యక్రమాల ద్వారా వందలాది జిల్లాల్లో వైద్య కళాశాలలు స్థాపించారు.
- యోగా, ఆయుర్వేదం వంటి మన సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయి.
- విద్యా వ్యవస్థను వాస్తవ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి.
- కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, డిజిటల్ ఎకానమీ, డిజైన్ ఆధారిత తయారీ వంటి అంశాలపై మరింత దృష్టి సారించాలి.
- భవిష్యత్ సాంకేతికతలకు సిద్ధమవుతున్న సందర్భంగా అవకాశాల లేమి కారణంగా ఏ ఒక్క విద్యార్థిని కూడా వెనుకబడకుండా చూడాలి.
- ఇటీవల సంవత్సరాల్లో క్రీడలు జాతీయ అభివృద్ధిలో కీలక రంగంగా మారాయి.
- ఖేలో ఇండియా’ వంటి కార్యక్రమాలు దేశ క్రీడా వ్యవస్థలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి, దేశవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాలు బలోపేతం అవుతున్నాయి.

**దేశవ్యాప్తంగా మనం రసాయన రహిత వ్యవసాయం, సహజ వ్యవసాయంపై దృష్టి సారించాలి. సహజ వ్యవసాయం, దాని ద్వారా లభించే రసాయన రహిత ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మనకు ఒక విశాల మార్గాన్ని అందిస్తాయి. దీనిని సులభతరం చేయడానికి సర్టిఫికేషన్ వ్యవస్థలు, ప్రయోగశాల సౌకర్యాలు సహా అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి ఏర్పాటు చేస్తోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*(మార్చి 6న జరిగిన బడ్జెట్ వెబినార్‌లో)*



**యువ శక్తి ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో నిండి ఉన్నప్పుడే అది నిజమైన జాతీయ శక్తిగా మారుతుంది. సంస్థలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు కలిసి పనిచేసినప్పుడు మార్పు వేగం మరింత పెరుగుతుంది. ఈ బడ్జెట్ అనంతర వెబినార్‌లు భవిష్యత్ కాలానికి స్పష్టమైన దిశను చూపుతాయని నాకు విశ్వాసం ఉంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

రంగాలు ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో శక్తివంతమైన సాధనాలుగా నిలుస్తాయి. ‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్– ప్రజల ఆశయాల సాధన’ అనే అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గత దశాబ్దంలో దేశ ప్రజల ఆలోచనా విధానంలో గణనీయమైన మార్పు చోటుచేసుకుందని పేర్కొన్నారు. నేడు ప్రతి యువ భారతీయుడు ఏదో కొత్తదాన్ని సృష్టించాలని ఆకాంక్షిస్తున్నాడు. ఈ కొత్త ఆలోచనా విధానమే దేశానికి అతిపెద్ద బలం. ఇది ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి అత్యంత విలువైన మూలధనం. ఈ సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగించుకోవాలంటే మన విద్యా వ్యవస్థను నిరంతరం ఆధునీకరించడం అవసరం.

పీఎం ముద్ర, ఈ-నామ్, యూపీఐ

# బలమైన ఆర్థిక భద్రతా చక్రం

*భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) ద్వారా స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం, ఈ-నామ్ వంటి వేదికల ద్వారా రైతులు తమ పంటలను విక్రయించేందుకు సౌలభ్యం కల్పించడం ద్వారా.. ప్రభుత్వం కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తోంది. అదనంగా, ఎప్పుడైనా, ఎక్కడైనా చిన్న, పెద్ద వ్యాపారాలు చెల్లింపులను స్వీకరించేందుకు, పౌరులకు లావాదేవీలను సులభతరం చేయడానికి ప్రారంభించిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) డిజిటల్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకువస్తూ సమగ్రతను పెంచుతోంది.*

గత ఏడాదే భారత్ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ద్వారా, దేశ ఆర్థిక బలాన్ని అంచనా వేయవచ్చు. ఈ అభివృద్ధి వేగం ఇలాగే కొనసాగితే, వచ్చే రెండున్నర నుంచి మూడు సంవత్సరాల్లో భారత్ ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకుంటుందని అంచనా. ఇంకా, 2030 నాటికి భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ఈ వృద్ధిలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. దేశంలో 6 కోట్లకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. ఇవి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పించాయి.

గత ఏడాది బడ్జెట్‌లో ఎంఎస్ఎంఈల నిర్వచనాన్ని విస్తరించడం ద్వారా వాటి అభివృద్ధికి మరింత మద్దతు కల్పించినట్లు అయింది. దశాబ్దం క్రితం వరకు ఎంఎస్ఎంఈలు సులభంగా రుణాలు పొందడం సాధ్యం కాలేదు. అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రుణాల అందుబాటు సులభమై దేశ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపింది. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రూ. 37 లక్షల కోట్లకు పైగా రుణాలు మంజూరు చేశారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే సాధనంగా మారింది.

గత 11-12 సంవత్సరాల్లో ప్రభుత్వం ఉపాధి, స్వయం ఉపాధిని పెంచేందుకు










ప్రధాన మంత్రి ముద్ర యోజన

# వ్యాపార సామర్థ్య స్ఫూర్తికి ఊతం

*ప్రధాన మంత్రి ముద్ర యోజన 8 ఏప్రిల్ 2015 న ప్రారంభమైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా వ్యాపార విప్లవానికి దారితీసింది. ఇది ఆర్థిక సమగ్రత, గ్రామీణ స్థాయి ఆవిష్కరణలను బలోపేతం చేసింది. ఈ పథకం ద్వారా 5.6 కోట్లకు పైగా రుణాలకు ఆమోదం లభించగా, వ్యాపారాలకు రూ. 37 లక్షల కోట్లకు పైగా నిధులు అందుబాటులోకి వచ్చాయి...*

- పీఎం ముద్ర యోజన కింద సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఎలాంటి పూచికత్తు లేకుండా రూ. 10 లక్షల వరకు రుణాలు అందిస్తారు. ఇది ఉపాధి, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తుంది.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 'తరుణ్ ప్లస్' అనే కొత్త విభాగం కింద ముద్ర రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచారు. ఇది ఇప్పటికే రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన వ్యాపారవేత్తలకు అందుబాటులో ఉంటుంది.
- 2025-26 బడ్జెట్‌లో హోమ్‌స్టేలకు ప్రత్యేక విభాగాన్ని ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హోమ్‌స్టేలు ఈ రుణాన్ని పొందేందుకు అర్హత కలిగి ఉంటాయి.
- 2026 జనవరి 2 నాటికి ఈ పథకం ప్రారంభం నుంచి, రూ. 37.31 లక్షల కోట్ల విలువైన 56.31 కోట్ల ముద్ర రుణాలు పంపిణీ చేశారు.



Pradhan Mantri mudra Yojna

పథకం ప్రారంభం నుంచి 2025 అక్టోబర్ వరకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 33.4 కోట్ల రుణ ఖాతాలకు **₹15.6** లక్షల కోట్లు మంజూరు చేశారు.

చిన్న రుణాలలో **69%** మహిళా వ్యాపారవేత్తలు పొందారు.

> చిన్న వ్యాపారాలు విస్తరించేందుకు ఎంఎస్ఎంఈల నిర్వచనాన్ని మార్చాం. క్రెడిట్ గ్యారంటీ పరిధిని పెంచాం. ముద్ర పథకం కింద మొదటిసారిగా వ్యాపార రంగంలోకి ప్రవేశిస్తున్న సాధారణ పౌరులకు ఎలాంటి గ్యారంటీ లేకుండా పెద్ద మొత్తంలో రుణాలు అందించాం. లబ్ధిదారుల్లో 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కుటుంబాలకు చెందినవారే. చిన్న వ్యాపారాలు ద్వారా యువత పెద్ద కలలను సాకారం చేసుకునేలా చేయడం మా లక్ష్యం.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భద్రతను కల్పించే ఒక వ్యవస్థను నిర్మిస్తోంది. ఈ విధానాలు భారత ఆర్థిక వ్యవస్థను అద్వితీయంగా మారుస్తున్నాయి. స్వాతంత్ర్య శతాబ్ది అయిన 2047 నాటికి 'ఎగువ మధ్య-ఆదాయ దేశం' హోదాను సాధించే లక్ష్యంతో, ఈ దేశం ఆర్థిక వృద్ధి, నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక ప్రగతి అనే పటిష్టమైన పునాదిపై ముందుకు సాగుతోంది. కోట్లాది మంది ప్రజలు సులభంగా రుణాలు పొందడమే కాకుండా, 'జాతీయ వ్యవసాయ మార్కెట్' (ఈ-నామ్) వంటి వేదికల ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి 1,522 మండీలను అందుబాటులోకి తెచ్చారు. తద్వారా వారికి ఆర్థిక భద్రతను కల్పిస్తున్నారు. భారతదేశ యూపీఐ ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల విధానంలో మార్పు తీసుకువచ్చింది.ఒక అధ్యయనం ప్రకారం 2030 నాటికి భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ దేశ మొత్తం ఆర్థిక వ్యవస్థలో సుమారు ఐదో వంతు భాగాన్ని ఆక్రమించనుంది.

**జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్)**

# రైతులకు సులభ మార్కెట్ అవకాశాలు

*జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్) రైతులు, వ్యాపారులను పారదర్శకమైన, పోటీతో కూడిన డిజిటల్ వేదిక ద్వారా అనుసంధానించింది. దీని వల్ల వారు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మరిన్ని అవకాశాలు పొందుతూ, దేశవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లను అనుసంధానిస్తుంది. ఈ వేదిక రైతులకు ఎక్కువ ధరలకు తమ పంటలను విక్రయించే స్వేచ్ఛను అందిస్తూ ఆర్థిక భద్రతను కల్పించే ఒక వ్యవస్థను ఏర్పరచింది...*



- 2016 ఏప్రిల్ 14న ప్రారంభమైన ఈ వేదికపై రూ. 4.40 లక్షల కోట్లకు పైగా వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేయడం జరిగింది.
- ఈ-నామ్ మొబైల్ యాప్ ద్వారా నిరంతరం నోటిఫైడ్ సరుకుల ధరలపై ఉచిత మొబైల్ ఆధారిత సమాచార సేవలు అందుబాటులో ఉన్నాయి.
- ఈ యాప్ రైతులకు 100 కిలోమీటర్ల పరిధిలోని మార్కెట్ల (మండీలు) ప్రస్తుత ధరలు, వాటిని చేరుకునేందుకు మ్యాప్‌లను చూపిస్తుంది.
- వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరీక్షను సులభతరం చేస్తూ శుభ్రపరచడం, గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకేజింగ్ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను అందిస్తుంది.
- ఈ-నామ్‌లకు సంబంధించిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు 1800-270-0224 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది.
- మధ్యవర్తులపై రైతుల ఆధారపడటం తగ్గింది. చర్చా శక్తి పెరిగింది. ఈ-నామ్ భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడుతోంది.

**ఈ-నామ్ నెట్‌వర్క్**

| | |
|---|---|
| మండీలు | 1522 |
| వ్యాపారం చేయగల వ్యవసాయ ఉత్పత్తులు | 247 |
| రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు | 27 |
| నమోదిత రైతులు | 18 మిలియన్లు |
| వ్యాపారులు | 2,72,000 |
| కమీషన్ ఏజెంట్లు | 1,20,000 |
| ఎఫ్‌పీఓలు | 4,698 |

*(గణాంకాలు– 28 ఫిబ్రవరి 2026 నాటికి)*

UNIFIED PAYMENTS INTERFACE


# సరళమైన డిజిటల్ రిటైల్ చెల్లింపులు

*యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) రిటైల్ చెల్లింపులను సులభతరం చేసింది. ప్రతిరోజూ సుమారు 640 మిలియన్ల లావాదేవీలు జరుగుతున్నాయి. 2016 ఏప్రిల్ 11న ప్రారంభమైన యూపీఐ, ప్రజల కోసం నిర్మించబడిన సాంకేతికతగా ప్రపంచవ్యాప్తంగా జీవన విధానాలు, ఆర్థిక వ్యవస్థలను అనుసంధానిస్తున్న ఒక విజయగాథగా నిలిచింది...*

రోజుకు **640** మిలియన్లకు పైగా లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతున్నాయి.

యూపీఐలో **65** మిలియన్లకు పైగా వ్యాపారులు, 691 బ్యాంకులు అనుసంధానమై పనిచేస్తున్నాయి.

- 2026 జనవరిలో 28.33 లక్షల కోట్ల విలువైన 21.70 బిలియన్ల లావాదేవీలు నిర్వహించడం జరిగింది.
- భారతదేశంలో మొత్తం రిటైల్ చెల్లింపుల లావాదేవీలలో 81%కు పైగా యూపీఐ ద్వారా జరుగుతున్నాయి.
- భూటాన్, ఫ్రాన్స్, మారిషస్, నేపాల్, ఖతార్, సింగపూర్, శ్రీలంక, యుఎఇ వంటి మరో 8 దేశాల్లో కూడా యూపీఐ అందుబాటులో ఉంది.
- అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం లావాదేవీల పరిమాణం పరంగా యూపీఐ ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌గా గుర్తించారు.
- ఏసీఐ ప్రపంచవ్యాప్త నివేదిక ప్రకారం ప్రపంచ రియల్ టైమ్ చెల్లింపుల వ్యవస్థలో లావాదేవీల పరిమాణంలో సుమారు 49 శాతం వాటాను యూపీఐ కలిగి ఉంది.




గత దశాబ్దంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం గణనీయమైన సాంకేతిక పురోగతిని సాధించి, ప్రపంచ స్థాయి శక్తిగా ఎదిగింది. అదే సమయంలో అసంఘటిత ఆర్థిక వ్యవస్థను కూడా క్రమబద్ధీకరించింది. సాంకేతికత ఆర్థిక లావాదేవీలను మరింత పారదర్శకంగా మార్చింది.



**PMO India**
@PMOIndia

पीएम किसान सम्मान निधि योजना देश के छोटे किसानों के लिए, सामाजिक सुरक्षा का एक माध्यम बन गई है: PM @narendramodi in Guwahati



**Rajnath Singh**
@rajnathsingh

रक्षा क्षेत्र में भारत पूरी गति से आत्मनिर्भरता की ओर बढ़ रहा है, और इसके सकारात्मक परिणाम स्पष्ट दिख रहे हैं। आज भारतीय नौसेना के लिए वॉरशिप्स और सबमरीन भारतीय शिपयार्ड्स में ही बन रही हैं। हमारा लक्ष्य स्पष्ट है 2030 तक दुनिया के टॉप टेन शिपबिल्डिंग नेशन्स में स्थान बनाना और 2047 तक टॉप फाइव में पहुँचना।



**Amit Shah**
@AmitShah

UCC, डेमोग्राफिक चेंज की रोकथाम में भी कारगर सिद्ध होगा। मोदी सरकार द्वारा लाया गया हाई पावर डेमोग्राफी मिशन जल्द ही अपना काम शुरू करेगा।



**Nitin Gadkari**
@nitin_gadkari

गरिबों का स्वास्थ्य अच्छा रहें, उन्हें कम लागत में 💊💉दवा उपलब्ध हो, इस उद्येश्य से प्रधानमंत्री श्री @narendramodi जी द्वारा कार्यान्वित 'प्रधानमंत्री भारतीय जन औषधि परियोजना' के अंतर्गत 🇮🇳 देश के गरिबों को दवाई औसत बाजार मूल्य की तुलना में 50 से 90 प्रतिशत तक सस्ती मिल रही है। सस्ती दवा के साथ साथ जन औषधि परियोजना देश भर में रोजगार सृजन में भी मददगार साबित हो रही है।



**Shivraj Singh Chouhan**
@ChouhanShivraj

आज हमारी बेटियाँ बड़ी संख्या में कृषि शिक्षा की ओर आगे बढ़ रही हैं। इसी दिशा में ICAR शीघ्र ही एक जेंडर प्लेटफॉर्म लॉन्च करने जा रहा है, जो पूरे देश के कृषि अनुसंधान नेटवर्क में महिला-केंद्रित शोध को नई गति और दिशा देगा।



**Giriraj Singh**
@girirajsinghbjp

माननीय प्रधानमंत्री जी के नेतृत्व में भारत में रोजगार के नए अवसर अब मेट्रो शहरों से आगे बढ़कर Tier-2 और Tier-3 शहरों में तेजी से विकसित हो रहे हैं।

देश के लगभग 70% रोजगार नॉन-मेट्रो शहरों में हैं, जिनमें Tier-3 शहरों की हिस्सेदारी 40% है। यह बढ़ती औद्योगिक गतिविधियों और युवाओं के लिए नए अवसरों का संकेत है।

# Modernising Delhi is essential to showcase India to the world: Modi

The Hindu Bureau
NEW DELHI




Prime Minister Narendra Modi being felicitated by Union Minister Manohar Lal and Chief Minister Rekha Gupta on Sunday. ANI

Prime Minister Narendra Modi on Sunday inaugurated two new Delhi Metro corridors and laid the foundation stone for three more metro lines. He said the government was working in mission mode to address the diverse challenges facing the city.

He inaugurated and laid the foundation stone for projects worth ₹15,200 crore under the Central government's General Pool Residential Accommodation (GPRA) redevelopment plan. The total cost of all projects is around ₹33,500 crore.

Addressing a rally at Burari, Mr. Modi said the projects ranging from the growth of the Metro network to the establishment of modern residential complexes for thousands of government employees would give a new momentum to the development of Delhi. "The people of Delhi, with new hope and a new resolve, formed the double-engine government here a year ago, and its result is visible today in these development works," he said.

The two new corridors are the Majlis Park-Maujpur Babarpur (Pink Line) corridor of 12.3 km and the Deepali Chowk-Majlis Park (Magenta Line) corridor of 9.9 km. The three new corridors for which the foundation stone was laid are R.K. Ashram Marg to Indraprastha, Aerocity to Indira Gandhi Airport Terminal-1 and Tughlakabad to Kalindi Kunj.

### Global identity

Mr. Modi said Delhi was the global identity and energy symbol of Indian democracy, and that modernising the capital's infrastructure and connectivity was essential for showcasing India's confidence to the world. "The more modern, convenient, and better connected Delhi becomes, the more strongly India's self-confidence will be visible to the world," he said.

Attacking the previous Aam Aadmi Party government, Mr. Modi said it was essential to remove the "*AAP-da*" (disastrous) government in Delhi as if there had not been an "*AAP-da*" government, the Metro Phase Four project would have been completed long ago. "For their own political interest, the previous government had put the convenience of millions of people of Delhi at stake. Now, after the formation of the BJP government, Delhi's all-round development has accelerated tremendously," he said.

Mr. Modi said the people in Delhi were not only getting access to improved road, metro and bus connectivity, but also the benefits of Ayushman scheme, SVANidhi credit card, new convention facilities and museums, and would soon get a clean Yamuna. "The current development model focuses on immediate action and tangible results, ensuring that projects are swiftly transitioned from planning to ground-level execution. Every family in Delhi will now lead a more prosperous life," he said.

Chief Minister Rekha Gupta said the government had taken steps to tackle pollution and waterlogging and brought a new drainage master plan for the city after 50 years to address long-standing issues. She highlighted changes brought in to improve transparency in governance, schemes for women and the poor.

# PM: TN wants a govt for every family, not for just one family

## Positions NDA As Alternative To DMK In State

V.Srivatsal@timesofindia.com



ANI

AIADMK's general secretary Eddapadi K Palanisami felecitating Modi in Trichy

**Trichy:** Prime Minister Narendra Modi Wednesday positioned NDA as a credible alternative to Dravida Munnetra Kazhagam in Tamil Nadu and called upon the people to support the alliance to bring transparent governance and faster development to the state.

Speaking at the NDA rally in Trichy, Modi said the upcoming election was the most important election in Tamil Nadu's history. "The choice before the people is clear. One path leads to dynasty politics and corruption. The other path leads to development, opportunity and honest governance," he said.

Modi said "the desire for change is gaining huge momentum. The whole state has made up its mind to throw out DMK govt. People want a govt for every family, not for just one family, and they know only NDA can bring that change."

He said infrastructure funds given to Tamil Nadu had tripled in the last decade. The NDA govt has spent nearly Rs 57,000 crore on highways, which is four times more than the Congress-DMK govt. "Nearly Rs 8,000 crores has been invested in building rural roads," Modi said.

Farmers of the delta are the backbone of Tamil Nadu's food security but DMK has failed to deliver on its promises, he said. "They deserved fair prices, good facilities and modern storage infrastructure. DMK also promised a big increase in MSP for paddy but failed to fulfil these promises," he said. He alleged that illegal sand mining was destroying rivers and threatening the environment. "Yet those responsible for this continue to enjoy DMK's protection," he claimed.

The rally was attended by leaders of the alliance parties, including AIADMK general secretary Eddapadi K Palanisami, PMK's Anbumani Ramadoss, AMMK's TTV Dhinakaran and TMC leader G K Vasan. This is the third time Modi has visited the state this year and the second this month.

EPS attacked CM M K Stalin for criticising AIADMK's alliance with BJP. "It's their alliance which is in tatters. DMK has become a slave of Congress and managed to retain the alliance only by begging Congress," he claimed.

Earlier, at a govt event, the PM inaugurated and laid foundation stones for projects worth Rs 5,600 crore.

## PM to give land deeds to Assam tea workers

Prabin.Kalita@timesofindia.com

**Guwahati:** PM Modi will launch the distribution of land deeds to thousands of tea workers in poll-bound Assam on March 13, giving them a stake in plantations where they have lived and worked for two centuries since British planters brought them from villages of Chotanagpur division, Bihar and Bengal.

Nearly 3.5 lakh families across 825 tea estates stand to benefit, with the initiative seeking to legalise land rights of generations living in labour lines without homesteads of their own. "The PM will hand over the first land patta to a designated tea garden worker. Distribution will then be carried out across the state," CM Himanta Biswa Sarma said.

Tea tribes and Adivasis, about 20% of Assam's population, influence nearly 35 of 126 assembly seats. The assembly amended the Assam Fixation of Ceiling on Landholdings Act in Nov 2025 to enable transfer of labour lines to workers.

# Won't leave our people stranded in W Asia: Modi

Vishnu Varma
letters@hindustantimes.com

**THIRUVANANTHAPURAM:** Prime Minister Narendra Modi on Wednesday appealed to the people not to pay attention to rumours or panic over LPG supply disruptions caused by the ongoing war in West Asia as he accused the Congress of making provocative statements and asserted that the government was committed to ferrying Indians to safety.

In a series of events in poll-bound Tamil Nadu and Kerala, Modi also hailed the achievements of the Union government, accused the two state governments of corruption, and said the National Democratic Alliance will do well in the upcoming assembly elections.

"I understand that you may be concerned about the prevailing situation in the Gulf and West Asia, particularly about the safety of our citizens. You must remember that we have a government at the Centre committed to ferrying Indians to safety...All our friendly countries are assisting our citizens and we are indebted to them. But it is unfortunate that the Congress is playing politics over it. It is making provocative statements. It wants the situation to worsen so that it can laugh and make reels about Modi," the PM said in Kochi.

"Even at the time of war, the Congress and the Left ecosystems are creating panic and fear. I urge the people to remain alert," he said.

Later in the day, in Tiruchirappalli, Modi urged that only verified information be disseminated.

"I would like to appeal to people, let us only spread correct, verified information...There is no need to panic or pay attention to rumours. In any situation, we have seen how our government always puts the interests of India above everything...we will navigate every situation successfully," he said.

In Kerala, Modi claimed credit for tweaking the name of the state to 'Keralam', unveiled a slew of development projects in the fields of petroleum, railways, and roads worth around ₹10,000 crore, and appealed to voters to choose a BJP-led NDA government instead of the repeat Left Democratic Front-United Democratic Front cycle of regimes.

"Changing the name of the state is a tribute to the emotions of the people. The renaming is a tribute to the glorious history and tradition of the Malayalam language," he said. In February, the Union cabinet approved the proposal to rename the state as 'Keralam'. The Kerala assembly had unanimously passed a resolution in August 2023 to rename the state as 'Keralam' in all languages.

Modi said that the state did not achieve the kind of progress and development it deserved despite ample resources in culture, nature, technology and talent. "The LDF and the UDF think their opportunity for power comes every five years. That's why they do not work for the development of the state. That's why projects get stalled. It is important to break this pattern in Kerala. You have given the LDF and UDF 70 years. Please give the BJP-led NDA five years. You will see glimpses of 'viksita Keralam'. This is Modi's guarantee," he said.

"The LDF and the UDF may vary in names, but they are partners in crime, corruption, communalism, halting developing and destroying industries. While the UDF is dependent on the Jamaat-e-Islami and wants to break the peace of Kerala, the LDF has age-old ties with the PDP whose leader was involved in extremist acts. You must remain alert about both forces," he added.

Modi said the "prince" of the Congress party, a reference to Rahul Gandhi, didn't know that the youth of Kerala and across India are developing drones. "The Congress has no trust or faith in the youth of this country. The Congress's yuvaraj can never fully realise the potential of the youth of Kerala," he said.

Earlier in the day, Modi addressed the golden jubilee celebrations of the Akhila Kerala Dheevara Sabha, an outfit representing the fisherfolk community in the state. He also undertook a roadshow from Marine Drive to JLN Stadium in Kochi.

In Tiruchirappalli, the PM slammed the Dravida Munnetra Kazhagam rule in Tamil Nadu and said that people wanted a government that worked for every family and not just for one family. "In DMK rule, everything starts and ends with one family...In 2021, people of Tamil Nadu brought DMK to power, and instead of taking it as a responsibility, they have betrayed the mandate," he said.

Further, just like all rivers go to sea, all corrupt money in the state goes to one family, he alleged.

The DMK was "infamous for their scientific corruption" model, he said, and alleged that "ministers may change, MLAs may change, but power remains only with one dynasty."

On the international airport status for Madurai, he said the Centre brought the world to the doorstep of the city. "The whole of Tamil Nadu has made up its mind to throw out the DMK regime."

With inputs from PTI

# PM unveils ₹10,800-cr projects in Kerala, State govt boycotts event

Our Bureau
Kochi

Prime Minister Narendra Modi on Wednesday launched multiple infrastructure and development projects worth over ₹10,800 crore in Kerala, amid a boycott of the function by Chief Minister Pinarayi Vijayan and other Ministers.

State Ministers stayed away from the event following the omission of PWD Minister PA Mohammed Riyas from the inaugural function of the first stretch of the six-lane expansion of National Highway 66 in Kozhikode.

Ahead of the Prime Minister's inauguration of the highway expansion, Mohammed Riyas protested at Ramanattukara in Kozhikode, describing the exclusion of a State Minister from the event as a humiliation to the State.

### KEY PROJECTS

Among the key projects inaugurated were the ₹5,500-crore Polypropylene Unit at the BPCL Kochi Refinery, the six-lane Kozhikode Bypass, a 50-MW floating solar project at West Kallada in Kollam, three redeveloped railway stations under the Amrit Bharat Station Scheme, and the Shoranur–Nilambur Road Railway Line Electrification Project.



Prime Minister Narendra Modi addressing a public meeting in Ernakulam on Wednesday

### SOLAR PROJECT

Speaking on the occasion, Modi said the unit at BPCL Kochi Refinery will have the capacity to produce four lakh tonnes per annum to support packaging, automotive components, medical devices, textiles sectors and household products.

**Modi stressed the need to generate more power to support various industrial sectors as India emerges as a manufacturing hub**

While laying the foundation stone for the 50-MW floating solar project at West Kallada, Modi stressed the need to generate more power to support various industrial sectors as India emerges as a manufacturing hub in AI and semiconductor industries.

Clean and green energy will be essential to support this growth, he said, adding that the project will contribute to India's clean-energy goals and reinforce the country's commitment to a sustainable and low-carbon future.

Kerala, with a large number of water bodies, holds great potential in floating solar power plants.

He said the six-lane Thalapady-Chengala section of NH-66, built at a cost of over ₹2,650 crore, forms part of the Mumbai-Kanyakumari Economic Corridor.

# PM asks ministers to keep watch on energy concerns

RAJESH KUMAR THAKUR @ New Delhi

PRIME Minister Narendra Modi is learnt to have expressed serious concern over India's energy security, amid the ongoing tensions involving the United States, Israel, Iran and the Gulf nations.

While chairing a meeting of the Union Cabinet on Tuesday, the Prime Minister directed his ministers to remain vigilant and ensure that citizens are not inconvenienced as a result of the evolving geopolitical situation linked to the conflict.

According to sources, Modi directed members of his Cabinet to work diligently to minimise any potential impact of the West Asia tensions on citizens. "Departments have been asked to closely monitor developments and ensure that contingency plans are in place, particularly in sectors that could be directly affected by fluctuations in energy supplies", said a senior source.

Modi is also learnt to have highlighted the importance of strong coordination among ministries so that the government can respond effectively and in a timely manner should circumstances worsen. He stressed that preparedness, close monitoring and coordinated efforts across departments would be crucial in safeguarding the country's energy security and protecting the interests of citizens.


The Prime Minister's remarks come amid growing global uncertainty, with governments worldwide closely watching developments of the West Asia conflict.

ఘన విజయం

# భారతదేశంలో చిరుతల అర్ధశతకం

*ప్రపంచంలోని అత్యంత విశిష్టమైన వన్యప్రాణి జాతుల్లో ఒకటైన చిరుత 1952లో భారతదేశంలో అంతరించిపోయిన జాతిగా ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం 'ప్రాజెక్ట్ చీతా'ను ప్రారంభించింది. 2022 సెప్టెంబర్‌లో నమీబియా నుంచి తీసుకువచ్చిన ఎనిమిది చిరుతలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కునో నేషనల్ పార్క్‌లో విడుదల చేశారు. ప్రస్తుతం భారత భూభాగంలో చీతాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2026 మార్చి 9న నమీబియా చిరుత 'జ్వాలా' కునో నేషనల్ పార్క్‌లో ఐదు కూనలకు జన్మనివ్వడంతో భారతదేశంలో ప్రస్తుతం మొత్తం చిరుతల సంఖ్య 53కు చేరుకుంది...*

- 2023లో 70 సంవత్సరాల తరువాత తొలిసారిగా భారత భూభాగంలో చిరుత కూనలు జన్మించాయి.
- భారత భూభాగంలో జన్మించిన తొలి చిరుత 'ముఖి' 2025 నవంబర్‌లో ఐదు చిరుత కూనలకు జన్మనిచ్చింది.
- నమీబియా నుంచి వచ్చిన చిరుత 'జ్వాలా' ఇప్పుడు మూడోసారి తల్లిగా మారి ఐదు పిల్లలకు జన్మనిచ్చింది.
- భారతదేశంలో జన్మించిన చిరుత పిల్లల సంఖ్య 33కు చేరుకోగా, మొత్తం చిరుతల సంఖ్య 53కి పెరిగింది.
- దక్షిణాఫ్రికాకు చెందిన చిరుత 'గామిని' ఇటీవల రెండోసారి తల్లిగా మారి నాలుగు కూనలకు జన్మనిచ్చింది.
- 2026 ఫిబ్రవరి 9న బోట్స్‌వానా నుంచి భారత్‌కు తొమ్మిది చిరుతలను తీసుకు రాగా, వాటిని కునోలో క్వారంటైన్ ఎన్‌క్లోజర్లలో విడుదల చేశారు..


తన కూనలతో చిరుత 'జ్వాలా'




**RNI NO.: DELTEL/2020/78829 APRIL 1-15, 2026**

RNI Registered No DELTEL/2020/78829 (Publishing Date: Mar 19,2026 Pages: 44)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003